
సాక్షి 24|7

మంచిర్యాల

బుధవారం 30-8-2017



మంగళవారం నాటికి ఉమ్మడి ఆదిలాబాద్‌లో జిల్లాల వారీగా వర్షపాతం (మిల్లీమీటర్లలో)

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం



- జూనియర్ కాలేజీల ప్రారంభోత్సవాల్లో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి
- తాండూర్‌లో కళాశాల ఏర్పాటుకు హామీ

- 16లో

భూకబ్జాదారులు ఎవరో తేల్చండి

- ఎవరికీ భయపడాల్సిన పనిలేదు.. మీ వెనుక మేమున్నాం.. చర్యలు తీసుకోండి
- కలెక్టర్‌కు ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్సీ పురాణం సతీష్ ఆదేశం

- 2లో

వర్షపాతం.. లోటు

- అడవుల జిల్లాలో అత్యల్ప వర్షపాతం
- ఇన్‌ఫ్లోతో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో నిండుతున్న రిజర్వాయర్లు
- కుమురం భీం, మంచిర్యాలలో వెనుకబాటు
- ఎల్లంపల్లి దిగువన ఎడారిని తలపిస్తున్న గోదావరి
- ఆదిలాబాద్ మినహా మూడు జిల్లాల్లో లోటు వర్షపాతం



జలకళ సంతరించుకున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల:

అడవులు ఎక్కువుంటే వర్షాలు పుష్కలంగా కురుస్తాయన్న విషయం తెలిసిందే. కానీ ఈసారి ఎందుకో అడవుల జిల్లాగా పేరున్న ఉమ్మడి ఆదిలాబాద్‌పై వరుణుడు కినుక వహించాడు! పునర్విభజన తరువాత ఏర్పాటైన నాలుగు జిల్లాల్లో కేవలం ఆదిలాబాద్‌లోనే సగటున సాధారణ వర్షపాతం నమోదైంది. మిగతా కుమురంభీం, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో లోటు వర్షపాతం నెలకొనడం గమనార్హం. దీంతో ఉమ్మడి జిల్లాలోని మధ్యతరహా, చిన్నతరహా - మిగతా 2లో



ఎల్లంపల్లి ప్రాజెక్టు దిగువన ఎడారిని తలపిస్తున్న గోదావరి..

వర్షపాతం.. లోటు

▶మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టులు కళతప్పాయి. పైన కురుస్తున్న వర్షాలతో నీల్వాయి ప్రాజెక్టు పొంగిపొర్లుతుండగా.. కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తారు. నీల్వాయి, గెడ్డన్న సుద్దవాగు, స్వర్ణ, సాత్నాలకు ఇన్‌ఫ్లో పెరిగింది. మిగతా జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీరు చేరలేదు. భారీ నీటి పారుదల ప్రాజెక్టు అయిన ఎల్లంపల్లి రిజర్వాయర్ లోకి పైనుంచి వరదనీరు వచ్చి చేరుతోంది. ఇప్పటికే గోదావరి పొంగి రాయపట్నం పాత వంతెన నీట మునగగా, కొద్ది రోజుల్లోనే రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంటుందని అధికారులు చెపుతున్నారు. అదే సమయంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు దిగువన నీరు లేక గోదావరి ఎడారిని తలపిస్తోంది.

ఉమ్మడి ఆదిలాబాద్‌లో 30 మండలాల్లో లోటు వర్షపాతం

గతరెండు రోజులుగా వర్షం కురుస్తున్నప్పటికీ, అది సాధారణం నుంచి ఓ మోస్తారుగానే ఉండడంతో రిజర్వాయర్లకు నీరు రావడం లేదు. తాత్కాలికంగా పత్తి, సోయా, ఇతర పంటలకు ఈ వర్షాలు ఉపయోగపడుతున్నా రిజర్వాయర్లు నిండే స్థాయిలో లేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం 70 మండలాలు ఉండగా, అందులో 30 మండలాల్లో సాధారణం కన్నా తక్కువగా వర్షపాతం ఉంది. మంచిర్యాల, కుమురం భీం జిల్లాల్లో పరిస్థితి అధ్వానంగా ఉంది. మంచిర్యాలలో 18 మండలాలకు గాను రెండు మండలాల్లో మాత్రమే సాధారణ వర్షం కురవగా, కుమురం భీంలో 15 మండలాలకు గాను 13 మండలాల్లో లోటు వర్షపాతమే నమోదైంది. ఆదిలాబాద్ జిల్లాలో 18 మండలాలకు గాను ఆరు మండలాల్లో సాధారణం కన్నా 20 శాతం తక్కువ రికార్డయింది. భీంపూర్ మండలంలో వర్షపాతం –43 శాతం లోటు ఉండగా, నేరేడిగొండ, బోథ్‌లలో సాధారణం కన్నా అధికంగా వర్షం పడింది. నిర్మల్ జిల్లాలో సోన్, భైంసాలలో పరిస్థితి మెరుగ్గా ఉన్నప్పటకీ, జిల్లావ్యాప్తంగా 23 శాతం లోటు వర్షపాతం ఉంది. ఇక్కడ 19 మండలాలకు గాను తొమ్మిది మండలాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదవడం గమనార్హం.

గత రెండు రోజులుగా...

ఉపరితల ఆవర్తనం కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు నిర్మల్‌లోని బాసర, ముధోల్, తానూరు, కుబేర్, లోకేశ్వరం, దిలావర్‌పూర్, ఆదిలాబాద్‌లోని బేల, ఇంద్రవెల్లి, గుడిహత్నూర్, ఆదిలాబాద్‌రూరల్, బోథ్, ఇచ్చోడ, ఉట్నూరులలోని రైతులకు సంతోషాన్ని కలిగించాయి. మంచిర్యాల జిల్లాలో నెన్నెల, బెల్లంపల్లి, వేమనపల్లి, తాండూర్, జైపూర్, భీమారంలలో ఓ మోస్తారు వర్షాలు కురిసాయి. ఈ సందర్భంగా మంగళవారం ఉదయానికి జిల్లాలో సగటున 2.6 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కుమురం భీం జిల్లా బెజ్జూరు, కాగజ్‌నగర్, వాంకిడి, సిర్పూరు–యు మండలాల్లో ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది.

ప్రాజెక్టుల్లోకి వస్తున్న వరద..

ఉమ్మడి జిల్లాలో నీల్వాయి ప్రాజెక్టు పొంగి పొర్లుతోంది. ఈ ప్రాజెక్టు ఫుల్ రిజర్వాయర్ లెవల్ (ఎఫ్‌ఆర్‌ఎల్) 124కు నీటి మట్టంతో 0.846 టీఎంసీల సామర్థ్యానికి చేరింది. ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని మత్తడివాగు కూడా ఆశించిన స్థాయిలో నీటి సామర్ఠ్యనికి చేరింది. ఇక్కడ 0.57 టీఎంసీల సామర్థ్యానికి చేరువలో నీరు వచ్చింది. కడెం, స్వర్ణ, గడ్డెన్న సుద్దవాగు ప్రాజెక్టులు సైతం దాదాపుగా నిండిపోయాయి. ఇక మిగతా రిజర్వాయర్లేవీ పూర్తి నీటి సామర్థ్యాన్ని ఇప్పట్లో అందుకునే స్థాయిలో లేవు. కుమురం భీం ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 10.393 టీఎంసీలు కాగా, ఇంకా నాలుగు టీఎంసీల నీరు రావలసి ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్టులో జలకళ కనిపిస్తున్నా ఇంకా రెండు మీటర్ల నీరు చేరాల్సి ఉంది. పూర్తి నీటి సామర్థ్యానికి ఆరు టీఎంసీలు తక్కువగా ఉంది. ఇది పూర్తిగా నిండితే తప్ప ఔట్‌ఫ్లో ఉండే అవకాశం లేదు. ప్రస్తుతం 12,477 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. వట్టివాగు, ఎన్టీఆర్ సాగర్, గొల్లవాగు, రాళ్లవాగులలోకి నీరు భారీగా వచ్చి చేరాల్సి ఉంది.

ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ప్రాజెక్టుల స్థితిగతులు (ఎఫ్‌ఆర్‌ఎల్ మీటర్లలో, సామర్థ్యం టీఎంసీలలో)

ప్రాజెక్టు	ఎఫ్‌ఆర్‌ఎల్	ప్రస్తుత స్థితి	సామర్థ్యం	ప్రస్తుత స్థితి
ఎల్లంపల్లి	148	146	20.175	14.866
కుమురంభీం	243	238.500	10.393	6.351
వట్టివాగు	239.50	233.900	2.890	1.107
ఎన్టీఆర్ సాగర్	326.300	322.050	0.370	0.164
గొల్లవాగు	155.50	152.56	0.567	0.250
నీల్వాయి	124	124.200	0.846	0.846
రాళ్లవాగు	151.50	147.900	0.408	0.143
సాత్నాల	286.50	284.15	1.240	0.740
మత్తడివాగు	277.50	276.60	0.570	0.550
కడెం	213.36	212.87	7.63	7.088
స్వర్ణ	360.57	360.30	1.40	1.00
సుద్దవాగు	358.7	355.9	0.762	0.651

ఉన్నత పాఠశాలలకు ఐచ్ఛిక సెలవులు రద్దు

మంచిర్యాలసిటీ: ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని ఉన్నత పాఠశాలలకు ఇప్పటినుంచి ఐచ్ఛిక సెలవులను ఇవ్వరాదని ప్రధానోపాధ్యాయులను కోరుతూ రాష్ట్ర విద్యాశాఖ మంగళవారం 2497/పీఆర్‌ఓజీ–11/ఏ1/2016–17, తేదీ 28.8.17 ఉత్తర్వులను జారీ చేసింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ప్రతి ఏడాది ఐదు ఐచ్ఛిక సెలవులను సంబంధిత ప్రధానోపాధ్యాయులు సెలవు ప్రకటించేవారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఉన్నత పాఠశాలలకు సెలవు ప్రకటించరాదని, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు మాత్రమే సెలవు ప్రకటించాలని ఆదేశించింది. ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మాత్రం ఆ ఐదు ఐచ్ఛిక సెలవులను తమకు అవసరం ఉన్నప్పుడు ఉపయోగించుకోవచ్చని ఆదేశాల్లో పేర్కొంది.

సెప్టెంబర్ 1న ధర్నా

మంచిర్యాలసిటీ: ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రాల్లో టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.స్వామిరెడ్డి మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. సీపీఎస్ విధానంతో ఉపాధ్యాయులకు నష్టం ఎక్కువగా ఉందని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించే వరకు ఉపాధ్యాయులు సంఘటితంగా పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించడానికి ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన కోరారు. సమావేశంలో ప్రేంరావ్, బన్న రవీందర్, కొత్త సత్తయ్య ఉన్నారు.

జిల్లాలో 26.6 మిల్లీమీటర్ల వర్షపాతం

మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లాలో సోమవారం నుంచి మంగళవారం వరకు 26.6 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. జిల్లా సాధారణ వర్షపాతం 817.1 మిల్లీమీటర్లు కాగా 536.7 మిల్లీమీటర్లు నమోదైంది. జిల్లా సగటు వర్షపాతం 34 శాతం లోటుగా నెలకొంది.

డబుల్ బెడ్‌రూం నిర్మాణం వేగవంతం చేయాలి

- గృహనిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- కలెక్టర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం



మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

మంచిర్యాలటౌన్: జిల్లాలో చేపడుతున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్సీ పురాణం సతీశ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్‌లతో కలిసి డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో 1530 ఇళ్లు, రెండో విడతలో 3200 ఇళ్లు, మొత్తం 4,730 ఇళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. అందులో మొదటి విడతలో 1530 ఇళ్లకు గాను 1180 ఇళ్లకు టెండర్, 295 ఇళ్లకు అగ్రిమెంట్ పూర్తయ్యిందని చెప్పారు. అర్బన్‌లోని మంచిర్యాలలో 120 ఇళ్లు, బెల్లంపల్లిలో 160, మందమర్రిలో 160 ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నామని, రూరల్‌లోని దేవాపూర్‌లో 15 ఇళ్ల నిర్మాణం జరుగుతోందని వివరించారు. స్థలం సమస్య లేదని, కాంట్రాక్టర్లు టెండర్లకు రావడంలోనే కొంత ఇబ్బందిగా ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇసుక ఉచితంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చినా గిట్టుబాటు కావడం లేదన్నారు. అగ్రిమెంటులో కొన్ని సవరణలు చేస్తే బాగుంటుందని విప్ ఓదెలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జిల్లాలో డబుల్ బెడ్‌రూం పథకం విషయంలో వెనుకబడి ఉన్నామని, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలందరి సహకారం తీసుకుని వేగవంతం చేయాలని కోరారు.

రైతు సమన్వయ కమిటీలు వేయాలి

ప్రభుత్వం వచ్చే ఏడాది ఖరీఫ్ నుంచి రైతులకు ఎకరానికి రూ.4 వేల చొప్పున పెట్టుబడి ఇవ్వనుందన్నారు. సెప్టెంబర్ ఒకటి నుంచి 9 వరకు గ్రామ, మండల, జిల్లాస్థాయిల్లో రైతు సమన్వయ కమిటీలు వేసి, తుది జాబితాను సిద్ధం చేయాలన్నారు. 9 నుంచి 15 వరకు కమిటీ సభ్యులకు శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. భూసర్వే 90 శాతానికి పైగా పూర్తయ్యిందని, సమస్యాత్మక భూములను డిసెంబర్ 15లోగా క్లియర్ చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు సమగ్ర సర్వే కోసం 20 టీంలను ఏర్పాటు చేశామన్నారు. ఎంపీ బాల్క సుమన్ మాట్లాడుతూ పెట్టుబడి పథకంతో రైతుల్లో ఆనందం వెల్లువిరుస్తుందని తెలిపారు. భూ రికార్డులను ట్యాంపరింగ్ చేసేందుకు వీలు లేకుండా పకడ్బందీగా చేపడుతున్నట్లు చెప్పారు. పాతమంచిర్యాల నుంచి రాళ్లవాగుపై నాలుగు చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మంచిర్యాలను సుందర పట్టణంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న కలెక్టర్‌ను అభినందించారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఆర్వో ప్రియాంక, మున్సిపల్ చైర్‌పర్సన్ మామిడిశెట్టి వసుంధర, ఆర్డీవో శ్యామలాదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి, ఎంపీ, విప్, ఎమ్మెల్సీ, కలెక్టర్‌లను జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు సన్మానించారు.

సీపీఎస్ రద్దుకు నేటినుంచి నిరసనలు

మంచిర్యాలక్రైం: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఈనెల 30 నుండి సెప్టెంబర్ ఒకటి వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు తెలిపారు. టీఎన్‌జీవోఎస్ భవన్‌లో మంగళవారం సీపీఎస్ రద్దు కోరుతూ చేపట్టే నిరసన కార్యక్రమాల వాల్‌పోస్టర్లను అవిష్కరించారు. సీపీఎస్ విధానం రద్దు చేసేంత వరకు అలుపెరుగని పోరాటం చేసేందుకు ఉద్యోగులు ముందుకు రావాలని సురేస్‌బాబు కోరారు. 30న రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల పరిధిలో నిరసన ర్యాలీలు నిర్వహించాలన్నారు. సెప్టెంబరఒకటిన రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు చేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగులంతా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, రాజశేఖర్, పవన్, జ్యోతి, అక్బర్, రవీందర్, వెంకట్, కృష్ణ, నారాయణచారి, సంపత్, సునీల్‌చారి పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మంచిర్యాలఅర్బన్: ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈనెల 29న ఆర్టీసీ డయల్ యువర్ డీఎం నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల డిపో మేనేజరు రజని కృష్ణ తెలిపారు. సమస్యలతో పాటు సలహాలు, సూచనలను ఫోన్ ద్వారా స్వీకరించటం జరుగుతుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రయాణికులను కోరారు.

ఈ అమ్మకు చదువులమ్మే దిక్కు..

ఆ మాతృమూర్తిది చివరి మజిలీ.. జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ హరీ రామ అనుకునే వయసు.. ఉన్న చోట సలహాలిస్తూ.. సంప్రదాయలు అలవరుస్తూ సాగే దశ.. ఒక్కసారిగా అందరూ దూరమైతే.. ఎన్నో మంచి చెడులు చూసిన ఆ ముసలి మనసు చిన్నబోదా? దర్జాగా బతికిన జీవితం భిక్షాటన చేయాల్సి వస్తే.. ఆ చివరి మజిలీ తల్లడిల్లదా? ఊరికి తీసుకెళ్తామని చెప్పి ఆటో ఎక్కించి మెట్లపై ఒదిలేస్తే ఆ అమ్మ కనులు చెమ్మగిల్లవా?



అనాథగా గుడిమెట్లపై కూర్చున్న అవ్వ

ముథోల్: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన గంగమ్మ బాసర గుడి మెట్లపై భిక్షాటన చేస్తోంది. ఎక్కడి నుంచి వచ్చావు అవ్వ అని 'సాక్షి' పలుకరించింది. ఊరికి తీసుకెళ్తానని తన మేనల్లుడు వడ్ల నర్సయ్య గుడిమెట్లపై వదిలివెళ్లాడని అవ్వ పేర్కొంది. తనకు ఎవరూ లేరని, పెద్ద సార్లు, ఇంకెవరైనా ఆదుకోవాలని అవ్వ వేడుకుంటోంది.

అమ్మ దొంగా..! వ్యాపారి ఇంట్లో చోరీ

- ఏడున్నర తులాల బంగారం, 32 తులాల వెండి అపహరణ

మంచిర్యాలక్రైం: మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన బట్టల వ్యాపారి గంగిశెట్టి సతీష్ ఇంట్లో సోమవారం రాత్రి దొంగతనం జరిగింది. రూ.15వేలు నగదు, 32 తులాల వెండి, ఏడున్నర తులాల బంగారు ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్లినట్లు ఎస్సై ఆకుల అశోక్ తెలిపారు. సతీష్ కొంతకాలంగా రెడ్డి కాలనిలోని వీ వేణుగోపాల్‌రావు ఇంట్లో కుటుంబంతో అద్దెకు ఉంటున్నాడు. అతడు కుటుంబసభ్యుతో కలిసి నిజమాబాద్‌లోని బంధువుల ఇంటికి సోమవారం ఉదయం వెళ్లాడు. ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని మంగళవారం ఉదయం ఇంటి యజమాని వేణుగోపాల్ రావు గమనించారు. దొంగతనం జరిగినట్లు అనుమానించి సతీష్‌కు ఫోన్‌లో సమాచారం అందించాడు. వెంటనే సతీష్ ఇంటికి చేరుకుని పరిశీలించగా పైన పేర్కొన్న వస్తువులు కనిపించలేదు. ఈ మేరకు అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు డాగ్‌స్క్వాను రంగంలోకి దింపగా.. పట్టణంలోని మేన్‌రోడ్ వరకు వెళ్లి ఆగిపోయింది. చాలా రోజుల తర్వాత మంచిర్యాల జిల్లా కేంద్రంలో దొంగతనం జరిగిందని. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.





పరిశీలిస్తున్న పోలీసులు

• హత్యా..? ఆత్మహత్యా..?

ఇంటినుంచి వెళ్లి.. చేనులో శవమై..

సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటినుంచి వెళ్లిపోయిన యువకుడు మంగళవారం ఉదయం తమ పత్తిచేను సమీపంలో శవమై కనిపించాడు. పోలీసులు ఇది ఆత్మహత్య అని పేర్కొంటుండగా.. కుటుంసభ్యులు మాత్రం సమీప బంధువులే మంత్రాల నెపంతో కొట్టి చంపారని ఆరోపిస్తున్నారు. ఇంతకీ ఏం జరిగింది? యువకుడు ఎలా చనిపోయాడు?

- ఆత్మహత్య అంటున్న పోలీసులు
- మంత్రాల నెపంతో కొట్టిచంపారు : కుటుంబసభ్యులు
- పోలీసులకు ఫిర్యాదు.. ఆరుగురిపై కేసు



చెన్నూర్ ప్రభుత్వాస్పత్రి ఎదుట ఆందోళన చేస్తున్న కుమార్ కుటుంబీకులు



కుమార్ మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోదనలు

చెన్నూర్‌రూరల్: చెన్నూర్ మండలంలోని దుగ్నెపల్లి గ్రామానికి చెందిన గంద్రకోట కుమార్(20) అనే యువకుడు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం... కుమార్ తండ్రి మంత్రాలు చేస్తున్నారని సమీప బంధువులు అయిన గంద్రకోట అనిల్, అశోక్, లింగయ్య, రాజయ్య, లచ్చక్క, స్వరూప గత కొంత కాలంగా వీరితో గొడవ పడుతున్నారు. సోమవారం ఉదయం కూడా వారు కుమార్‌తో గొడవకు దిగారు. మీ తండ్రి మంత్రాలు చేస్తున్నారంటూ దూషించారు. మనస్తాపానికి గురైన కుమార్ ఇంటినుంచి వెళ్లిపోయి పురుగుల మందు సేవించి మృతి చెందాడు.

రాత్రంతా వెతికినా...

గ్రామానికి చెందిన గంద్ర కోట మల్లయ్య, గట్టక్కలకు ఇద్దరు కుమార్తెలు రజిత, పద్మతో పాటు కుమారుడు కుమార్ ఉన్నాడు. తండ్రితో కలిసి వ్యవసాయం చేస్తున్నాడు. సోమవారం ఉదయం సమీప బంధువులు గొడవపడటంతో అతడుఎ తీవ్ర మనస్తాపం చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు ఇంటినుంచి వెళ్లిపోయిన కుమార్ రాత్రయినా ఇంటికి రాకపోవడంతో పలుచోట్ల వెతికారు. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో ఏం జరిగిందోనని రాత్రంతా ఆందోళనకు గురయ్యారు. అతడి వద్ద ఫోన్ లేకపోవడంతో సమాచారం దొరకలేదు. మంగళవారం ఉదయం 7గంటల ప్రాంతంలో తండ్రి మల్లయ్య చెల్లాయిపేట వద్ద తమ పత్తి చేనుకు వెళ్తుండగా చేను సమీపంలో కుమార్ శవమై కనిపించాడు.

పరిశీలించిన పోలీసులు

కుమార్ చనిపోయిన విషయాన్ని వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. మృతుడి శరీరంపై గాయాలు లేవని పోలీసులు పేర్కొన్నారు.

ఆరుగురిపై కేసు

పైన పేర్కొన్న సమీప బంధువులు మంత్రాల నెపంతో తరచూ గొడవ పడుతున్నారని, ఈ నేపథ్యంలో వారే కుమార్‌ను కొట్టి చంపారని తల్లిదండ్రులు ఆరోపించారు. చేతికందిన కొడుకు కష్టసుఖాల్లో తోడుంటాడనుకుంటే అందరికీ దూరమయ్యాడంటూ బోరున విలపించారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుమార్ మృతికి కారకులైన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు చెన్నూర్ పట్టణ సీఐ వెంకటరమణ తెలిపారు.

బంధువుల ఆందోళన

కుమార్ మృతదేమాన్ని పోస్టుమార్టం చేస్తున్న సమయంలో పురుగుమందు వాసన రాలేదని, ఆఆరుగురే కొట్టి చంపారని ఆరోపిస్తూ కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. కుమార్ మృతికి కారకులైన ఆరుగురిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసుల జోక్యంతో ఆందోళన సద్దుమనిగింది.

కట్నం కోసం వేధించిన భర్తకు జైలు

నేరం.. శిక్ష

బెల్లంపల్లి: కట్టుకున్న భార్యను వరకట్నం తీసుకురావాలని వేధించిన భర్తకు న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. బెల్లంపల్లి టూటౌన్ ఎస్‌హెచ్‌వో జె.సురేష్ కథనం ప్రకారం.. బెల్లంపల్లి ఇంక్‌లైన్ రడగంబాల బస్తీకి చెందిన అడ్డూరి శ్రీనివాస్‌కు కొన్నాళ్ల క్రితం స్రవంతితో వివాహం జరిగింది. పెళ్లైన కొంతకాలం వరకు అన్యోన్యంగానే ఉన్న శ్రీనివాస్ ఆ తర్వాత భార్యను కట్నం తీసుకు రావాలని వేధించేవాడు. భర్త వేధింపులు భరించలేక స్రవంతి 2012లో టూటౌన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాస్‌ను అరెస్టు చేసి కోర్టుకు పంపించారు. కేసు విచారణకు రావడంతో ఏపీపీ రాజారాం సాక్షులను ప్రవేశపెట్టి నేరం రుజువు చేశారు. బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయస్థానం శ్రీనివాస్‌కు రెండు సంవత్సరాల జైలుశిక్ష , రూ.500 జరిమానా విధించింది.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- 11 మంది అరెస్టు.. కోర్టులో హాజరు
- రూ.98 వేల నగదు, 9 సెల్‌ఫోన్‌లు స్వాధీనం



పేకాటరాయుళ్లను అరెస్టు చూపుతున్న సీఐ స్వామి

ఆదిలాబాద్: ఆదిలాబాద్ పట్టణంలోని వడ్డరకాలనీలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో టూటౌన్ సీఐ స్వామి తన సిబ్బందితో కలిసి మంగళవారం దాడులు నిర్వహించారు. ఎస్సై శ్రీనివాస్, పోలీసు సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. షేక్‌రస్తుం ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో వెంటనే అక్కడికి చేరుకుని 11 మందిని అరెస్టు చేశామన్నారు. వారినుంచి రూ.98 వేల నగదు, తొమ్మిది సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులందరినీ రిమాండ్‌కు తరలించామన్నారు. కాలనీల్లో పేకాట, మట్కా ఆడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

బస్సులో దొరికిన మొబైల్ అప్పగింత

భైంసా(ముథోల్): పట్టణంలోని ఐకేపీ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది పోశెట్టి తనకు దొరికిన మొబైల్‌ఫోన్‌ను తిరిగి అప్పగించాడు. పోశెట్టి మంగళవారం ఉదయం నిజామాబాద్ నుంచి భైంసాకు ఆర్టీసీ బస్సులో వస్తున్నాడు. భైంసాలో బస్సు దిగే క్రమంలో సీటుకింద పడి ఉన్న సెల్‌ఫోన్ పోశెట్టికి కనిపించింది. దొరికిన మొబైల్‌కు ఫోన్‌కాల్ రావడంతో తిరిగి అప్పగిస్తానని సమాధానం ఇచ్చాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాకు చెందిన నవీన్ బంధువుల ఇంటికి వస్తూ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఫోన్ నవీన్‌దేనని నిర్ధారించుకుని ఐకేపీ సిబ్బంది, పోశెట్టి తిరిగి అప్పగించి తన నిజాయతీని చాటుకున్నాడు. నిజాయితీ చాటిన పోశెట్టిని స్థానికులు అభినందించారు.



నవీన్‌కు మొబైల్ అప్పగిస్తున్న పోశెట్టి

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం / ఆదిలాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

32.1°/24.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా




మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ



హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టొటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–	7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–	200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	230 ఖాళీ ఉన్నాయి
బుధవారం ప్రత్యేక సేవ	:	సహస్రకలశాభిషేకం



బాసర ఆలయ సమాచారం

బాసర: అన్నదానం.. రోజూ 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు, దర్శనవేళలు:

ఉదయం: 4గంటలకు ఆలయ ద్వారం తెరుచుట, 4.05 నుంచి 4.15 వరకు మేలుకొల్పు (గర్భాలయం శుభ్రంచేయడం), అభిషేకపూజ సామగ్రి, వాయిద్యాములతో గర్భలాయంలోనికి తీసుకరావడం, 4.15కు భక్తులకు అమ్మవారి ముఖమండప ప్రవేశం, 4.30కు అభిషేకం, తదుపరి అమ్మవారి మూలవిగ్రహదర్శనం, జలప్రాక్షణ, 6.30కు అమ్మవారికి ప్రాతఃకాల మహాహారతి, 7.30 నుంచి ఆర్జిత సేవలు.

మధ్యాహ్నం: 12.05 నుంచి 12.30 వరకు అమ్మవారికి నైవేద్య ఆరాధన, ఒంటిగంటకు ద్వార బంధనం, 2కు ద్వారం తెరుచుట, 2నుంచి సాయంత్రం 6వరకు సర్వదర్శనం, ఆర్జితసేవలు, 6.30కు అమ్మవారి ప్రదోశకాల పూజ నిర్వహించబడును.

రాత్రి: 7.05 నుంచి 7.25 వరకు అమ్మవారికి పూజలు... 7.30కు మహాహారతి, మంత్రపుష్పం, వేదస్వస్తి, 8.20కు అమ్మవారికి ఏకాంత సేవపూజ, 8.30కు ద్వారబంధనం.

ఫోన్ నంబర్లు

గదుల విచారణ	08752 255550
ఈవో	94910 00656
సూపరింటెండెంట్	94411 29737
వైశ్యసత్రం	08752 255521
బ్రాహ్మణసత్రం	08752 255522



త్వరలోనే ఉద్యోగాల భర్తీ చేపడతాం

- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి
- అంబేడ్కర్ స్టడీ సెంటర్‌లో డిజిటల్ క్లాస్ ప్రారంభం



అభ్యర్థులతో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

మంచిర్యాలటౌన్: అన్ని అడ్డంకులను తొలగించుకుని త్వరలోనే ఉద్యోగాల భర్తీ చేపడతామని డిప్యూటీ సీఎం, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్‌ను మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ పురాణం సతీశ్, ఎంపీ బాల్కసుమన్, ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలుతో కలిసి ప్రారంభించారు. స్టడీ సర్కిల్ గురించి కలెక్టర్ కర్ణన్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ జిల్లా ప్రాంతవాసులు హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లి పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు ఆర్థిక స్తోమత లేదని, వారిని దృష్టిలో ఉంచుకుని స్టడీ సర్కిల్‌ను జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి వారంలో ఒక సబ్జెక్ట్ నిపుణులతో అభ్యర్థులకు తరగతులను నిర్వహిస్తున్నామ చెప్పారు. డిజిటల్ క్లాస్‌తో ఆన్‌లైన్‌లోనే సబ్జెక్టులను నేర్చుకునే సౌలభ్యం ఏర్పడిందని వివరించారు. కడియం మాట్లాడుతూ పక్కా భవనం ఏర్పాటుకు తాను సహకరిస్తానని హామి ఇచ్చారు. కలెక్టర్ నిరుపేద అభ్యర్థుల కోసం చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం అభ్యర్థులతో మాట్లాడారు. ఈ స్టడీ సర్కిల్‌లో ప్రిపేర్ అయిన వారిలో తొమ్మిది మందికి గ్రూప్ పరీక్షల్లో ఎంపికయ్యారని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. నిరుద్యోగులు కొందరు వెంటనే డీఎస్సీ వేయాలని, ఉద్యోగాల భర్తీ చేయాలని ఆందోళన చేశారు. కార్యక్రమంలో డీఈవో రవికాంత్రావు, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ అత్తి సరోజ పాల్గొన్నారు.

భూ కబ్జా దారులెవరో తేల్చండి


- పత్రికల్లో వరుస కథనాలతో ప్రభుత్వ ప్రతిష్టకు దెబ్బ
- ఎవరికి భయపడాల్సిన పనిలేదు.. మీ వెనుక మేమున్నాం.. చర్యలు తీసుకోండి
- మంచిర్యాల కలెక్టర్ తీరుపై ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్సీ పురాణం సతీష్ ఆగ్రహం
- 'సాక్షి' వరుస కథనాలపై స్పందించిన ప్రజాప్రతినిధులు

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల: 'మంచిర్యాల మునిసిపాలిటీలోని భూ ఆక్రమణలపై 15 రోజులుగా ఓ పత్రికలో వరుస కథనాలు వస్తున్నాయి. అధికార పార్టీ నాయకులు అంటూ పత్రికల్లో వస్తుంటే టీఆర్ఎస్ పార్టీకి చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఏర్పడింది. మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. మీ పని మీరు చేయండి' అని పెద్దపల్లి లోక్‌సభ సభ్యుడు బాల్క సుమన్ జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్‌కు సూచించారు. మంగళవారం మంచిర్యాల కలెక్టరేట్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పురోగతిపై రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ డబుల్ బెడ్‌రూం ఇళ్లతో పాటు హరితహారం పురోగతిపై తన అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే క్రమంలో మంచిర్యాల మున్సిపల్‌లోని భూఆక్రమణలు, అసైన్డ్ భూముల క్రయవిక్రయాలు, ప్రభుత్వ భూములు పట్టాగా పహాణీల్లోకి ఎక్కిన అంశాలపై 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమవుతున్న కథనాలపై ఆయన స్పందించారు. రామాయణం ఎపిసోడ్ల తరహాలో ప్రతిరోజు పత్రికలో సీరియల్ కథనాలు వస్తుంటే ఏం చేస్తున్నారని ఆయన కలెక్టర్‌ను ప్రశ్నించారు. 'మీ వెనుక మేమున్నాం., ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు. అక్రమార్కులపై చర్యలు తీసుకోండి' అని భరోసా ఇచ్చారు. 'మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పైన కూడా దృష్టి సారించండి. ఈ పరిణామాలు మా పార్టీ ప్రతిష్టకు మచ్చ తెస్తాయి' అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పురాణం సతీష్ మాట్లాడుతూ ఈనెల 18న ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశంలోనే మంచిర్యాలలో భూ ఆక్రమణలకు సంబంధించి పత్రికలో వస్తున్న కథనాలపై ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 'అధికార పార్టీ నాయకులు, టీఆర్ఎస్ నేతలు అంటూ భూ అక్రమణలకు సంబంధించి పత్రికలో వార్తలు వస్తున్నాయి. తద్వారా ప్రభుత్వం బద్‌నాం అవుతోంది అని అన్నారు. మంత్రి, ప్రజాప్రతినిధులమంతా ఉన్నప్పుడు మీరు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు. పారదర్శకంగా పని చేయండి' అని కలెక్టర్‌కు సూచించారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దయాకర్‌రావు హాజరు కాలేదు. ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మంచిర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ మామిడిశెట్టి వసుంధర హాజరయ్యారు. మంత్రి సమక్షంలో 'సాక్షి' భూకబ్జా కథనాలపై జిల్లా అధికార యంత్రాంగాన్ని ఎంపీ, ఎమ్మెల్సీ ప్రశ్నించడం చర్చనీయాంశమైంది.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140



హలో సాక్షి..

మంచిర్యాల టౌన్(ఆర్‌సీ)	9010204423
మంచిర్యాల సిటీ	9603505050
మంచిర్యాల క్రైం	9704646937
మంచిర్యాల అర్బన్	9866342353
మంచిర్యాల అగ్రికల్చర్	9985600781
హాజీపూర్	9849248188
శ్రీరాంపూర్	9063117769
నస్పూర్	9177778751
లక్షెట్టిపేట	9849954456
దండేపల్లి	9963306884
జన్నారం	9492132722

విద్యావ్యవస్థ పటిష్టానికి కృషి

- 500 గురుకులాలు మంజూరు చేసిన ఘనత కేసీఆర్‌దే
- వచ్చేయేడు జనవరి నాటికి ఇంటింటికీ శుద్ధజలం
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి
- జన్నారంలో జూనియర్ కళాశాల భవనం ప్రారంభం



కళాశాల భవనాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మంత్రి ఐకేరెడ్డి, ఎమ్మెల్యే రేఖానాయక్



మాట్లాడుతున్న కడియం శ్రీహరి, వేదికపై ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యే రేఖానాయక్, మంత్రి ఐకేరెడ్డి తదితరులు

జన్నారం: రాష్ట్రంలో విద్యావ్యవస్థ పటిష్టం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి పేర్కొన్నారు. 125 గురుకుల పాఠశాలలు అడిగితే ఇవి సరిపోవని 500 పాఠశాలలు మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మండల కేంద్రంలో రూ.1.25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భందా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రేఖానాయక్ కోరిక మేరకు కళాశాలలో లైబ్రరీ ఏర్పాటు, ప్రహరీ సమస్య తీరుస్తామన్నారు. జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేసి తీరుతామన్నారు. వచ్చే యేడాది జనవరి నాటికి మిషన్ భగీరథలో భాగంగా ఇంటింటికీ శుద్ధనీటిని అందిస్తామన్నారు.

లక్ష ఉద్యోగాలు భర్తీ...

ఎన్నికల హామీ మేరకు లక్ష ఉద్యోగాల భర్తీ చేపడతామన్నారు. ఇందుకు సీఎం కసరత్తు ప్రారంభించారని తెలిపారు. జూలై 2018 వరకు లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. అప్పటి వరకూ ఒక్కొక్క నోటిఫికేషన్ వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ, గృహ నిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే రేఖానాయక్, ఆర్డీవో శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పర్యటన...

డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి పర్యటన మండలంలో ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. డీసీపీ జాన్‌వేస్లీ ఆధ్వర్యంలో ఏసీపీతో పాటు ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్సైలు, సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం వచ్చే దారి బురదమయం కావడంతో పరిశీలనకు వచ్చిన డీసీపీ విషయాన్ని ఈఈ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే సిమెంట్ కంకరతో బురద అయిన స్థలంలో పోయించి చదును చేయించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక భద్రత ఏర్పాటు చేశారు.

డిప్యూటీ సీఎం పర్యటనలో ఎంపీపీ చెటుపల్లి రాజేశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు నూతి లక్ష్మి, సర్పంచ్ అనసూయ, ఎంపీటీసీ జ్యోత్స్న, సహకార సంఘం చైర్మన్ బాల్తా రాజమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీశ్‌కుమార్, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా, మండల నాయకులు సత్యం, వినయ్‌కుమార్, మున్వర్‌అలీఖాన్, భరత్‌కుమార్, గుర్రం మోహన్‌రెడ్డి, ఎంబడి సత్యం, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు బాగు చేయండి





జన్నారం: మండలంలోని పొన్కల్ గ్రామ పంచాయతీ శ్రీలంక కాలనీకి వెళ్లే రోడ్డు బురదమయంగా మారింది. గుంతలలో నీరు చేరి ఇబ్బందికరంగా ఉంది. నడవడానికి వీలు లేకుండా పోతుంది. కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేదు. దీంతో మరింత ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలి.

- మామిడి లక్ష్మి, పొన్కల్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010204423

న్యూస్ బాక్స్

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

మంచిర్యాలసిటీ: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పద్య పఠనం, వ్యాకరణం అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ జైకిషన్‌ఓజా, పోటీల నిర్వహకులు లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

'హరితహారం'పై కళాజాత

దండేపల్లి: హరితహారం పథకంపై మండలంలోని వెల్గనూర్ జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం కళాజాత నిర్వహించారు. సాంస్కృతిక సారథి కళాకారులు హరితహారం విశిష్టతను పాటల రూపంలో తెలియజేశారు. మొక్కలు నాటడం, చెట్ల వల్ల కలిగి ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. హెచ్‌ఎం సద్ధర్‌అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గూడెం పాలక మండలి నియామకం

- ఐదేళ్ల నిరీక్షణకు తెర..!

దండేపల్లి(మంచిర్యాల): మంచిర్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన దండేపల్లి మండలం గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయ పాలకమండలిని నియమిస్తూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ నుంచి సోమవారం ఉత్తర్వులు అందినట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2012లో పాలక మండలి గడువు ముగిసింది. దీంతో అప్పటినుంచి పాలక మండలిని నియమించలేదు. ఐదేళ్ల నిరీక్షణ తర్వాత పాలక మండలిని నియమిస్తూ, ఉత్తర్వులు అందాయి. నూతన పాలకమండలితో ఈ నెల31న ప్రమాణస్వీకారం చేయించనున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

విధులు బహిష్కరించిన న్యాయవాదులు



విధులు బహిష్కరించి మాట్లాడుతున్న న్యాయవాదులు

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్ మాట్లాడుతూ 2012లోపు ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని న్యాయమూర్తులు తీసుకున్న నిర్ణయంతో న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలన్న విధానం పట్ల నిరసన తెలుపుతూ విధులు బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. విధులు బహిష్కరించిన వారిలో న్యాయవాదులు ప్రసన్నకుమార్, రవీందర్, భూంరెడ్డి, సత్యనారాయణ, పాల్‌సుధాకర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల్లో క్రీడా సామర్థ్యాన్ని పెంపొందించాలి

- డీఈవో రవికాంతరావు



పోటీలు ప్రారంభిస్తున్న డీఈవో రవికాంతరావు, స్లేట్ హైస్కూల్ సిబ్బంది

జన్నారం: విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడా సామర్థ్యాన్ని గుర్తించి పెంపొందించాలని డీఈవో రవికాంతరావు సూచించారు. మండల కేంద్రంలోని పైడిపెల్లి గార్డెన్‌లో ఏనుగు లింగారెడ్డి జ్ఞాపకార్థం మంగళవారం నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీయడానికి స్లేట్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం డీఈవోను స్లేట్ హైస్కూల్ కరస్పాండెంట్ ఏనుగు సుభాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో విజయ్‌కుమార్, ఎన్‌సీసీ అధికారి కట్ట రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

నస్పూర్: సీసీసీలోని మార్టిన్స్ గ్రామర్ హైస్కూల్‌లో జాతీయ క్రీడా దినోత్సవం, మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సబిహా సుల్తానా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయిలో వివిధ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల వైస్‌ప్రిన్సిపాల్ వసీం రాజా, పీఈటీ పెంచాల శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను వినియోగించుకోవాలి

ఉట్నూర్‌రూరల్(ఖానాపూర్): సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక యూత్ ట్రెయినింగ్ సెంటర్‌లో మంగళవారం ఉమ్మడి జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీయువకులకు మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కేరావు హాజరయ్యారు. వివిధ మండలాల నుంచి 142 మంది నిరుద్యోగ యువతీయువకులు మేళాకు హాజరయ్యారు. మేళాలో అపోలో ఫార్మసి నుంచి 19, ఫ్లిప్‌కార్ట్ 30, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ 12, బిగ్ సీ 15, గ్రూప్ 4 సెక్రెటరీ 30, లెమన్ మీడియా 9, మొత్తం 115 అభ్యర్థులను నియామకం చేశారు. ఐకేపీ ఏపీఎం రామకృష్ణ, వైటీసీ జేడీఎం నాగభూషణం, ఏసీ మల్లేశ్, అవినాశ్, కంపెనీ ప్రతినిధులు ప్రభు, రాజశేఖర్, అహ్మద్, కిరణ్, చంద్రకాంత్, అనిల్ పాల్గొన్నారు.

శ్రామికుల శ్రేయోభిలాషి సాఠే

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ
- ఉట్నూర్‌లో ఘనంగా అన్నభావు సాఠే జయంతి



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఉట్నూర్‌రూరల్(ఖానాపూర్): సమాజాన్ని జాగృతి పరిచిన కలం యోధుడు, శ్రామికుల శ్రేయోభిలాషి అన్నభావు సాఠే అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ కొనియాడారు. మంగళవారం ఉట్నూర్‌లో భారతీయ సాహిత్య సామ్రాట్ అన్నభావు సాఠే జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐబీలోని అంబేద్కర్ విగ్రహానికి, అంగడిబజార్‌లోని బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి, చిత్రపటాలకు మందకృష్ణ మాదిగ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి స్టార్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉన్నత చదువులు చదివి దళిత పీడిత వర్గాల కోసం పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అని, ఎలాంటి విద్యను అభ్యసించకుండా దళితుల అభివృద్ధి, సామాజిక అభివృద్ధికి పాటు పడిన యోధుడు అన్నభావు సాఠే అని కొనియాడారు. దళితుల అభివృద్ధికి ప్రవేశపెట్టిన హక్కులను పాలకులు తుంగలో తొక్కుతున్నారని ధ్వజమెత్తారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ఎస్సీ వర్గీకరణ అంశం వెనుకబడిపోయిందన్నారు. సాఠే జయంతిని దేశంలోని ఇంతర రాష్ట్రాలు అధికారికంగా నిర్వహిస్తుండగా, తెలంగాణ ప్రభుత్వం నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నీరు గారిపోతోందన్నారు. సాఠే అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాంబ్లే నాందేవ్ మాట్లాడుతూ.. సాఠే జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ.. ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ కమిటీ సభ్యుడు రాథోడ్ జనార్దన్, ఎమ్మార్పీఎస్ నాయకుడు కాంబ్లే బాలాజీ, రాంజీగోండ్ సొసైటీ డైరెక్టర్ జేపీ నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి సత్యనారాయణ, సాఠే అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్‌మోరే, ఇంద్రవెల్లి జేఏసీ కన్వీనర్ అనిల్‌కుమార్, కార్యనిర్వాహక సభ్యులు దాసరె రాంప్రసాద్, దావుల రమేశ్, జాదవ్ రమణానాయక్, బానోత్ రామారావు, బీఎన్ రమేశ్, సత్యనారాయణ, రాజేశ్వర్, నాతరి రాజుమాదిగ, బెరిగెడి మనోహర్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

- టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిరెడ్డి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆసిఫాబాద్: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని టీయూటీఎఫ్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు స్వామిరెడ్డి డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌తో సెప్టెంబర్ ఒకటిన చేపట్టనున్న సామూహిక ధర్నాపై మంగళవారం జిల్లా కేంద్రంలోని లయన్స్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ధర్నా ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో చేపట్టే ఆందోళనల్లో ఉపాధ్యాయులు పాల్గొనాలన్నారు. దేశంలోని 1.35 లక్షల మంది ఉపాధ్యాయులు సీపీఎస్‌తో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సమైక్య పాలనలో తీసుకొచ్చిన సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు గుదిబండగా మారిందన్నారు. దశాబ్దకాలంగా సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు పలు సందర్భాల్లో ఉద్యమించినప్పటికీ పాలకులు దీనిపై ఉదాసీన వైఖరి అవలంభించారన్నారు. సెప్టెంబర్ ఒకటిని చీకటి దినంగా పరిగణించాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చే క్రమంలో భాగంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్న ఉద్యోగ వర్గాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రెండు దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని యూనిఫైడ్ సర్వీస్‌రూల్స్‌కు సంబంధించిన పత్రం రాష్ట్రపతి ఆమోదం పొందగా, కొన్ని సంఘాల కుటిల ప్రయత్నంతో అమలులో జాప్యం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే న్యాయమైన చిక్కులు అధిగమించి, సర్వీసు నిబంధనలు రూపొందించి ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లు, డైట్ లెక్చరర్లు, పీజీ హెచ్ఎంలుగా పదోన్నతి కల్పించాలన్నారు. సత్వర బదిలీలకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర విభజన కారణంగా కొంత మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉపాధ్యాయులు తమ స్వరాష్ట్రానికి ఆసక్తి కనబరచినప్పటికీ, నేటి వరకు వారి ఆంకాంక్ష నెరవేర్చడం లేదని వాపోయారు. ఇటీవల ఇరు రాష్ట్ర ప్రభుత్వాల సీఎస్‌ల మధ్య వీరి బదిలీకోసం చర్చలు జరిగినప్పటికీ సమస్య కొలిక్కి రాలేదన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, కార్యదర్శి లచ్చిరాం, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.విశ్వప్రసాద్, పెండ్యాల సదాశివ్, జిల్లా గౌరవాధ్యక్షుడు గేడం జనార్దన్, బనోత్ ప్రకాశ్, సీహెచ్ రవి, ధన్‌రాజ్, కిల్లి వెంకట్రావు, రామకృష్ణ, లక్ష్మణ్, కిరణ్, రాజేశ్, జల్‌పత్‌రావు, పి.శంకర్, బాదిరావు, జమునాదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకా తప్పనిసరి

కెరమెరి(ఆసిఫాబాద్): 15ఏళ్లలోపు పిల్లలందరికీ ఎంఆర్ టీకా తప్పనిసరి అని మిజిల్స్–రుబెల్లా జాతీయ పర్యవేక్షకుడు డాక్టర్ కమలేశ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ధనోరా, సుర్దాపూర్ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులకు ఇస్తున్న వ్యాక్సినేషన్ తీరును ఆయన పరిశీలించారు. అనంతరం గతంలో వ్యాక్సినేషన్ చేసిన గ్రామాలను సందర్శించి ఇందుకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. ఆయనవెంట కెరమెరి పీహెచ్‌సీ వైద్యాధికారి సుంకన్న, సూపర్‌వైజర్లు సోము, కరుణేశ్వర్, చంద్రకాంత, ఏఎన్‌ఎంతదితరులున్నారు.

‘కడెం’కు కొనసాగుతున్న వరద ఉధృతి

కడెం(ఖానాపూర్): కడెం ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం తెల్లవారుజామున ఇన్‌ఫ్లో 12312.78 వేల క్యూసెక్కులు రావడంతో అధికారులు ఏడో నంబర్ గేటు 12 ఫీట్ల వరకు ఎత్తారు. 13415 వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు. మధ్యాహ్నం వరకు ఇన్‌ఫ్లో తగ్గడంతో వరద గేటు మూసివేసినట్లు జేఈ శ్రీనాథ్ తెలిపారు. పూర్తి స్థాయి నీటి మట్టం 700ల అడుగులు కాగా, ప్రస్తుతం 698 అడుగుల నీటి మట్టం ఉంది.

ఏఈఈ శ్రీకాంత్ కుటుంబాన్ని ఆదుకుంటాం

- ఆత్మహత్యకు బాధ్యుడైన అధికారిపై చర్యలు తీసుకుంటాం
- పీఆర్ ఇంజనీరింగ్ అసోసియేషన్ నేతలతో మంత్రి జోగు రామన్న



మంత్రి రామన్నకు వినతిపత్రం ఇస్తున్న అసోసియేషన్ నాయకులు

ఆదిలాబాద్‌అర్బన్: ఆసిఫాబాద్ పంచాయతీరాజ్ కార్యాలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ)గా పనిచేస్తున్న దేవి శ్రీకాంత్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర బీసీ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జోగు రామన్న హామీ ఇచ్చారు. శ్రీకాంత్ ఆత్మహత్యకు కారణమైన అధికా రిపై చర్యలు తీసుకుంటామన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ఎండపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ ఆసిఫాబాద్ డివిజన్ పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ విభాగం ఏఈఈగా పని చేశారు. ఆయన ఉన్నతాధికారి వేధింపులతో ఈ నెల 23న స్వగ్రామం ఎండపల్లిలో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై విచారణ జరుగుతోందని, నివేదిక రాగానే బాధ్యుడైన అధికారిపై చర్యలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రితో మాట్లాడి శ్రీకాంత్ కుటుంబసభ్యులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి రామన్నను పీఆర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. శ్రీకాంత్ ఆత్మహ్యకు కారణమైన అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పైస్థాయి అధికారుల వేధింపుల వల్లే శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నారని, తన సూసైడ్ నోట్‌లో కూడా అధికారుల వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు పేర్కొన్నారని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి రాజేందర్ దేశ్‌పాండే, పీఆర్ ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు శైలేందర్, జగదీశ్వర్, మురళీకృష్ణ, రాజేష్, చంద్రశేఖర్, ప్రకాష్, సయ్యద్ రఫతుల్లా ఆహ్మద్, చంద్రమోహన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పిస్తామన్న ప్రచారం నమ్మొద్దు

- గల్ఫ్ తెలంగాణ వెల్ఫేర్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు

రాయికల్(జగిత్యాల): విదేశాల్లో ఉపాధి కల్పిస్తామన్న ప్రచారాన్ని నమ్మొద్దని గల్ఫ తెలంగాణ వెల్ఫేర్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. దుబాయ్‌లోని గల్ఫ్ తెలంగాణ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎలాంటి కార్యదర్శులను నియమించలేదనితెలిపారు. తమ సంఘం పేరిట అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలో ఉచితంగా వీసాలు, ఉపాధి కల్పిస్తామని కొంత మంది ప్రచారం చేస్తున్నారన్నారు. అలాంటి ప్రచారాన్ని తాము ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాలు అవసరం ఉన్నవారు టామ్‌కామ్ ద్వారా సంప్రదించవచ్చన్నారు.

ప్రాజెక్టు దర్శిని



కిన్నెరసాని వచ్చిందమ్మా..

పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలు తీరుస్తున్న ప్రాజెక్టు

భద్రాద్రి కొత్తగూడెం నుంచి తూమాటి భద్రారెడ్డి :

గోదావరి పరీవాహక ప్రాంతం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న కిన్నెరసాని, తాలిపేరు జలాశయాలు సాగునీటి అవసరాలనే కాకుండా పారిశ్రామిక అవసరాలనూ తీరుస్తున్నాయి. గోదావరి దిగువ భాగంలో పాల్వంచ మండలంలో కిన్నెరసాని ప్రాజెక్టు, ఎగువన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సరిహద్దు చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగం పంచుకుంటున్నాయి. అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఇవి ఎప్పుడూ నిండుగా ఉంటాయి.

పారిశ్రామిక అవసరాల్లో కీలకపాత్ర..

1961లో నిర్మాణం ప్రారంభమైన కిన్నెరసాని 1972లో పూర్తయింది. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ ప్రాజెక్టు మొదట్లో కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు నీటిని అందించేది. 2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లోని 10వేల ఎకరాలకు సాగు నీరందించడం ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు తాగునీరు అందుతోంది. కిన్నెరసాని సామర్థ్యం 8.4 టీఎంసీలు. ఇందులో 6.95 టీఎంసీల (26.34 క్యూసెక్కులు) నీటిని వినియోగిస్తున్నారు. మిగిలిన 1.45 టీఎంసీలు డెడ్‌స్టోరేజ్‌గా 365 అడుగుల వరకు ఉంటుంది.

కిన్నెరసాని నుంచి నీటి కేటాయింపులు

కొత్తగూడెం మున్సిపాలిటీకి	0.473 టీఎంసీలు
(కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్) కేటీపీఎస్‌కు	2.712 టీఎంసీలు
పాల్వంచ మున్సిపాలిటీకి	0.200 టీఎంసీలు
నవభారత్ వెంచర్స్ లిమిటెడ్‌కు	0.126 టీఎంసీలు

“ ఇవే కాకుండా నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎండీసీ) కు : 0.031 టీఎంసీలు, పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లో 10వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

గిరిజనుల వరప్రదాయిని.. తాలిపేరు

గోదావరికి ఎగువ భాగంలో తాలిపేరు నదిపై నిర్మించిన తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం 1986లో పూర్తయింది. దీని నుంచి నీటిని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని గిరిజన రైతుల పొలాలకు వదులుతారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 0.75 టీఎంసీలు. దీనికున్న రెండు కాలువల ద్వారా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 24,700 ఎకరాలకు సాగునీరు అందుతోంది. అనధికారికంగా మరో 10 వేల ఎకరాలు పారిస్తారు. 70 మీటర్ల లోతు ఉన్న ఈ డ్యామ్ నుంచి ఎప్పటికప్పుడు నీటిని బయటకు వదలాల్సిందే. అదనపు నీటిని 25 గేట్ల ద్వారా గోదావరిలోకి వదులుతారు.





చిట్టా దొరికింది.. రికవరే.. తరువాయి

నిజానికి ఈ ఏడాది ప్రారంభంలోనే అద్దెకార్ల వినియోగంలో అవకతవకలపై ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. ర్యాండమ్‌గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పరిశీలన చేయగా విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. అక్రమాలకు పాల్పడిందెవరు?.. ఎంత మేరకు? రికవరీ ఎలా? అనే అంశాలపై దృష్టి పెట్టినట్టు సమాచారం.

అధికార్ల బాగోతం

ప్రభుత్వ శాఖల్లో పెద్దఎత్తున అక్రమాలు

ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలు కాకుండా సొంత వాహనాల వినియోగం

ఆదిలాబాద్ నుంచి గొడిశెల కృష్ణకాంత్ గౌడ్ :

ప్రభుత్వ శాఖల్లో అద్దె వాహనాల వినియోగంపై ఎన్నో ఏళ్లుగా అనేక విమర్శలు వస్తూనే ఉన్నాయి. అయితే ఇన్నాళ్లు చూసీచూడనట్టు వ్యవహరించిన ప్రభుత్వం ఇప్పుడు కన్నెర్ర చేస్తోంది. అసలు ఏ మేరకు అక్రమాలు జరుగుతున్నాయన్న విషయంపై ఆరాతీయగా కళ్లుచెదిరే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే ఏఏ జిల్లాల్లో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకున్నాయన్న విషయం మొత్తం ఉన్నతాధికారుల చెంతకు చేరిపోయింది.

రూ. 24,000 అద్దె వాహనానికి ఇప్పటి వరకు నెలకు 2,500 కిలో మీటర్లకు రూ. 24,000 చెల్లించే వారు.

రూ. 33,000 జూలై ఒకటి నుంచి నెలకు జిల్లాల్లో రూ.33 వేలకు పెంచారు.

రూ. 34,000 జీహెచ్‌ఎంసీలో పెంచిన మొత్తం

ప్రభుత్వ నిబంధనల ప్రకారం..

ప్రధానంగా ప్రభుత్వ శాఖల్లో కొత్త వాహనాల కొనుగోలుపై నిషేధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వ శాఖల్లో అత్యవసరమైతేనే వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న ప్రైవేట్ వాహనాలను మాత్రమే అద్దెకు తీసుకోవాలి. పెట్రోల్, డ్రైవర్ బత్తా, మెయింటెనెన్స్ చార్జీలు, ఇతర చెల్లింపులను ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాల్లో మండల, డివిజన్, జిల్లాస్థాయి వరకు అధికారులు అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలకు ప్రభుత్వం వాహనాలను సమకూర్చింది.

“ బోగస్ బిల్లులపై ఆడిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాహనాల లాగ్ బుక్స్ పరిశీలించాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులతోపాటు ఇందులో భాగస్వాములైన వారి నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇకపై బిల్లులు పాస్‌చేసే ముందు ట్రెజరీ అధికారులు పరిశీలన చేసుకోవాలని ఇప్పటికే మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.





ఉదాహరణకు.. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 45 అద్దె వాహనాలను ఉపయోగిస్తున్నారు. జిల్లా అంతటా కలిపితే 120 వాహనాలకు పైబడి ఉన్నాయి. వీటికి సుమారుగా ప్రభుత్వం నుంచి ప్రస్తుతం పెంచిన అద్దె ప్రకారం రూ. 40 లక్షలు ప్రతి నెలా చెల్లించాల్సి వస్తుంది.

రాజధానిలో ఇదీ పరిస్థితి..

అధిక వాహనాలను టెండర్లు లేకుండానే ఎంగేజ్ చేసుకుంటున్నారు. అధికారులు తమ బంధువులు, స్నేహితుల పేర్లపై ఉన్న వాహనాలకు బోగస్‌బిల్లులు పెడుతున్నారు. కొందరు సొంత వాహనాలకూ బిల్లులు పెడుతున్నారు. మరికొందరు అదనపు బాధ్యతలున్న పోస్టులోనూ ఒకే వాహనాన్ని వాడుతూ రెండుచోట్ల బిల్లులను క్లెయిమ్ చేసుకుంటున్నారు.

ర్యాండమ్ పరిశీలనలో అక్రమాలు బహిర్గతం

❖ **రంగారెడ్డిలో (వికారాబాద్, మేడ్చల్ కలుపుకొని):** ఈ జిల్లాల్లో కొంత మంది అధికారులు నిర్ణీత అద్దె చార్జీల కంటే అధిక మొత్తాన్ని వెచ్చించి వాహనాలను అద్దెకు తీసుకుంటున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుకుంటూ బోగస్ బిల్లులతో అద్దె దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.

❖ **నిజామాబాద్‌లో (కామారెడ్డి కలుపుకొని):** ఈ జిల్లాల్లో నిబంధనల ప్రకారం ప్రైవేటు ట్యాక్సీ వాహనాలు కాకుండా పలువురు అధికారులు తమ సొంత, కుటుంబ సభ్యుల పేర్లమీద ఉన్న వాహనాలపై బిల్లులను పొందుతున్నట్టు తేలింది. కొంత మంది అధికారులు ఏకంగా ఆటోలు, టూ వీలర్ల నంబర్లు పెట్టి బిల్లులను తీసుకుంటున్నట్టు బహిర్గతమైంది. ఏ నంబర్ల మీద అయితే బిల్లులు పొందుతున్నారో వారికి నెలనెలా రూ.1000 ఇచ్చి మిగతా బిల్లును వీరు కాజేస్తున్నారు. ట్రెజరీలో డీటీఓ, ఎస్టీఓలకు లంచమిచ్చి బిల్లుల పరిశీలన లేకుండా అద్దె పొందుతున్నట్లు స్పష్టమైంది.



❖ **ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ (ఉమ్మడి జిల్లాల ప్రకారం) :** ఈ జిల్లాల్లో వాహనాలు ఎక్కువ తిరగకపోయినప్పటికీ తిరిగినట్లుగా చూపిస్తూ బిల్లులు పొందుతున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుతూ అద్దె పొందుతున్నారు.

❖ **మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో :** కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడి బిల్లులు పొందడమే కాకుండా, కాంట్రాక్టర్ల ద్వారా డీజిల్ పోయించుకుంటున్నారని తేలింది.

❖ **వరంగల్ ఉమ్మడి జిల్లాలో :** సొంత వాహనాలను ఎంగేజ్ చేసుకుని, బంధువులు, స్నేహితుల పేర్లపై అద్దె తీసుకుంటున్నారు.

'శతాధిక' గణపతి

- 100 ఏళ్లకుపైగా కుభీర్‌లో వేడుకలు
- భైంసా ఉత్సవాలకు 98 ఏళ్లు..



భైంసాలో ఉత్సవాలు ప్రారంభించిన నారాయణ్‌వాగ్(ఫైల్)

భైంసా(ముథోల్): దేశంలో ఆంగ్లేయుల పాలన కొనసాగుతున్నకాలమది. అప్పట్లో స్వాతంత్రం కోసం ఎంతో మంది జాతీయ నాయకులు పోరాటాలు చేస్తున్నారు. బాలగంగాధర్ తిలక్ స్వాతంత్ర సాధన బాటలో అందరినీ సమైక్యం చేసేందుకు ఓ ఆలోచనతో ముందుకు కదిలాడు. ఆ రోజుల్లో ఆంగ్లేయులు సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఎక్కడా అనుమతి ఇచ్చేవారు కాదు. నలుగురు ఒక చోట కలుసుకునే అవకాశం లేకపోయేది. పది మంది ఒక చోట కలువాలంటే ఏదో ఒక ఉపాయాన్ని ఆలోచించాలని బాలగంగాధర్‌తిలక్ అనుకున్నారు. ఆ రోజుల్లో ఇళ్లలోనే గణపతి పూజలు జరిగేవి. అలాకాకుండా ప్రతియేటా గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠిస్తే అంతా కలిసి ఒకే చోట ఉత్సవాలు జరుపుకుంటారని ఆ దిశగా అడుగులువేశారు. దేశ భక్తి, దైవ భక్తి ఉన్న బాలగంగాధర్ తిలక్ ఇదే అవకాశాన్ని ఆసరాగా తీసుకుని దేశంలో గణేశ్ ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాలు నిర్వహిస్తూ ప్రజల్లో స్వాతంత్రానికి సంబంధించిన విషయాలను ఆనాటి నాయకులు చేరవేసేవారు. ఆ విధంగా గణేశ్ ఉత్సవాలు మన దేశంలో ప్రారంభమయ్యాయని చరిత్ర చెబుతోంది.

ప్రారంభం ఇలా..

1893లో బాలగంగాధర్ తిలక్ మహారాష్ట్రలోని పుణేలో శ్రీ కస్బ గణపతిని ప్రతిష్ఠించి ఉత్సవాలను ప్రారంభించాడు. అప్పటి నుంచి 125 ఏళ్లుగా ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

98 ఏళ్లుగా ఉత్సవాలు..

భైంసాలో 1919లో సార్వజనిక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో గోపాలకృష్ణ మందిరంలో మొదటిసారిగా నారాయణ వాగ్ సమక్షంలో ఉత్సవాలను ప్రారంభించారు. ఇప్పటికీ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. 98 ఏళ్లుగా గోపాలకృష్ణ మందిరంలో గణేశ్ ఉత్సవాలు ఇంకా కొనసాగుతున్నాయి. నిమజ్జనం రోజున ఇక్కడే పూజలు చేసి శోభాయాత్ర ప్రారంభిస్తారు. 1921లో హతిగణేశ్ మండలి ఉత్సవాలను ప్రారంభించింది. భైంసా పట్టణంలో 100కు పైగా మండళ్లు గణేశ్ ఉత్సవాలను జరుపుకుంటున్నారు. అప్పట్లో అంతా కలిసి భజనలు చేస్తూ ఒకేచోట ఉత్సవాలు చేసుకునేవారు. నేడు గణేశ్ మండళ్ల సంఖ్య 100కు పైగానే చేరింది.

40 ఏళ్లపాటు నిర్వహణ..



బాలగంగాధర్‌తిలక్ భైంసాకు వచ్చి అప్పట్లో సమావేశం ఏర్పాటు చేశారని మా పెద్దలు చెప్పారు. కుభీర్‌లో 1905లో యశ్వంత్‌రావు దేశ్‌ముఖ్ గణేశ్ ఉత్సవాలను విఠలేశ్వర ఆలయంలో ప్రారంభించారు. 1950 నుంచి 40 ఏళ్లపాటు గణేశ్ ఉత్సవ నిర్వాహణ నేనే చూశాను. వయస్సు పైబడడంతో ఇప్పుడు కమిటీవారు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆకాలంలో గణేశ్ ఉత్సవాల వద్దే ఊరంతా ఉండేవారు. అక్కడే నిద్రించేవారు. అంతా కలిసి ఉత్సవాలను జరుపుకునేవారు.

– వైద్యనాథ్, కుభీర్

కుభీర్‌కు వచ్చి...

ఆ సమయంలో ముథోల్ ప్రాంతం నైజాం పరిపాలనలో ఉండేది. ముథోల్ ప్రాంతమంతా నాందేడ్ జిల్లా పరిధిలోకి వచ్చేది. మహారాష్ట్రలోని పుణేలో 1893లో ప్రారంభించిన బాలగంగాధర్ తిలక్ తన పర్యటనలో భాగంగా ప్రస్తుత నిర్మల్ జిల్లాలోని ముథోల్ నియోజకవర్గ పరిధిలో గల కుభీర్‌కు చేరుకున్నారు. అప్పుడు కుభీర్‌ను పాలించే యశ్వంత్‌రావుదేశ్‌ముఖ్‌కు బాలగంగాధర్‌తిలక్ దగ్గరి బంధువు. 1905 లోనే భైంసాకు వచ్చిన బాలగంగాధర్‌తిలక్ పట్టణానికి చెందిన నారాయణ్‌వాగ్‌తో సమావేశమయ్యారు. 1905లోనే కుభీర్‌లో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కుభీర్‌ను పాలించే యశ్వంత్‌రావుదేశ్‌ముఖ్ గణేశ్ ఉత్సవాలను నిర్వహించేవారు. 1950 నుంచి 40 ఏళ్లపాటు కుభీర్‌కు చెందిన వైద్యనాథ్ ఉత్సవాల నిర్వాహణను చూసుకున్నారు. నేడు గ్రామస్తులు ఈ ఉత్సవాలను కొనసాగిస్తున్నారు. 112 ఏళ్లుగా కుభీర్‌లో ఉత్సవాలు కొనసాగుతున్నాయి.


భోసి గణనాథుడికి భక్తుల తాకిడి

తానూరు(ముథోల్): తానూరు మండలం భోసి గ్రామంలోని కర్ర వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కొనసాగుతోంది. సోమవారం రాత్రి ముథోల్ రవీంద్ర పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మిస్సింగ్ మిస్టరీ

- ఆరు నెలల్లో 225 మిస్సింగ్ కే
- నమోదుకే పరిమితం
- శోకసంద్రంలో కుటుంబ సభ్యు
- అక్రమ రవాణాకు గురవుతున్న
- వ్యభిచార కూపంలోకి యువత
- నేడు వరల్డ్ మిస్సింగ్ డే



వీడని మిస్టరీ..

జిల్లాలో మిస్సింగ్ కేసులు మిస్టరీగానే మిగిలిపోతున్నాయి. పోలీస్ యంత్రాంగం మిస్సింగ్ కేసుల వివరాలు నమోదుకే పరిమితమయ్యారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దర్యాప్తు ముందుకు సాగక తప్పిపోయిన వారి ఆచూకీ లభించడం లేదు. దీంతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోతున్నారు.

ప్రేమ పేరుతో మోసం..

యువతులను ఎక్కువగా ప్రేమ పేరుతో మోసం చేసిన సందర్భాలున్నాయి. ఇప్పటివరకు నమోదై
మిస్సింగ్ కేసుల్లో ఎక్కువగా ప్రేమ పేరుతో ఉన్నవే అధికం. బాల్యంలో ఉన్నవారు ఇంట్లోంచి వెళ్లి
న్నారు. కుటుంబీకులు కేసు పెడుతున్నారు. అనంతరం 18 సంవత్సరాలు నిండిన తర్వాత ప్రేమిక
కలిసి పోలీస్‌స్టేషన్‌కు వస్తున్నారు. అప్పుడు వారు మేజర్ అయినందున పోలీస్ అధికారులు వాగ
కేసును కొట్టేస్తున్నారు. ఇలాంటి సందర్భాలు కొన్ని ఉంటే, ప్రేమ పేరుతో యువతులను ఎత్తుకెళ్లి
తర్వాత హైదరాబాద్, ఢిల్లీ, ముంబాయి వంటి పెద్ద పెద్ద నాగరాల్లో గుట్టు చప్పుడు కాకుండా అ
ణలున్నాయి. ప్రేమ పేరుతో యువతుల్ని తీసుకెళ్లి వ్యభిచారం నడుపుతున్న ముఠాకు అమ్ముతున్న

పెరుగుతున్న కేసులు..

చిన్నాపెద్దా తేడా లేకుండా నిత్యం మిస్సింగ్ కేసుల సంఖ్య పెరుగుతూనే ఉంది. అధికంగా చిన్న పిల్లలు మొదలుకొని యుక్త వయసుకు చెందిన యువకులు తప్పిపోవడం గమనార్హం. వీరంతా ఏమవుతున్నారో ఎక్కడికి వెళ్తున్నారో అంతు చిక్కడం లేదు. కొంతమంది చిన్నపిల్లలను ఎత్తుకెళ్లి ఇతర రాష్ట్రాల్లో అమ్ముకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. యువతులను ప్రేమపేరుతో మోసంచేసి పడువు వృత్తుల్లో దింపుతున్నట్లు సమాచారం.

- రామగుడం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో 2017 జనవరి నుంచి జున్ నెల వరకు 225 కేసులు నమోదయ్యాయి. ఇందులో సుమారు 105 మంది ఆచూకీ గుర్తించారు. ఇంక 120మంది ఆచుకీ లభించలేదు.
- ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 2014లో 336 మిస్సింగ్ కేసులు నమోదు కాగ
37 మంది ఆ
- 2015లో 504
427 మంది
ఇంకా లభించ
- 2016లో 356
గుర్తించారు.

బడికి వెళ్లి ఇంటికి రాలేదు..



బెల్లంపల్లి : నాపేరు నల్లాల భాస్కర్. నిరుపేద కుటుంబం. నా భార్య నాగదేవత మార్కెట్లో కూరగాయలు అమ్ముతుంది. నేను సైకిల్ షాపులో పని చేస్తున్నాను. మాకు కూతురు, కొడుకు సంతానం. కన్నాల బస్తీలో ఉన్న ఓ ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్న నాకొడుకు పృధ్వీరాజ్ 2010 జూలైలో బడికి వెళ్లి ఇంటికి రాలేదు. బడికి, ఇతర ప్రాంతాలకు వెళ్లి వెతికినా మా కొడుకు జాడ తెలియలేదు. పక్షం రోజులు మా బంధువుల ఇళ్లలో, తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఆచూకీ దొరకలేదు. ఆ తర్వాత బెల్లంపల్లి ఒకటవ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినం. ఇప్పటికి ఏడేళ్లు అవుతున్నా ఇంతవరకు నా కొడుకు జాడ లభించలేదు. ఒక్కగానొక్క కొడుకు అదృశ్యం కావడంతో ఆ దిగులుతో నిత్యం ఎంతగానో కుములుతున్నం. ఎన్నిసార్లు ఠాణాకు వెళ్లి అడిగినా నా కొడుకు జాడను కనిపెట్టలేరు.

– నల్లాల భాస్కర్ (తండ్రి), బెల్లంపల్లి

ఏదో సాధించాలని ఎటో వెళ్లాడు..


గుర్తుగా మిగి
దుర్గంలక్ష్మణ్ ఫొ

వేమనపల్లి(బెల్లంపల్లి): కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం రామయ్య, చిన్నక్క నాలుగో సంతానం లక్ష్మణ్(37). చదువుల్లో ముందుండేవాడు. బీఎడ్ చేసి తనకున్న తెలివితో ఏదో చేయాలని తపించేవాడు. చదువుకుంటూనే సినిమా రంగంలో రాణించాలని హైదరాబాద్‌కు వెళ్లాడు. ఓ శిక్షణా సంస్థలో ఏడాది శిక్షణ తీసుకున్నాడు. అనంతరం సినీ రంగుల ప్రపంచంలో తనలాంటి వారికి చోటు దక్క
ఇంటి ముఖం పట్టాడు. మానసికంగా దెబ్బతిన్నాడు. ఉద్యోగం రాక
ధి దొరకక మానసికంగా కుంగిపోయాడు. రెండేళ్లుగా ఇంటికి దూరమ
య్యాడు. కొడుకు జాడ కోసం ఎక్కడెక్కడో తిరిగారు. కొడుకు ఆచూ
లభించక రందితో తండ్రి రామయ్య మంచం పట్టాడు. తల్లి చిన్నక్క
లోనే చనిపోగా గత రెండేళ్ల క్రితం మృత్యువాతపడ్డాడు.

...సులు
...లు
... చిన్నారులు
...తులు

'అమ్మా.. కాలేజీకి వెళ్లొస్తా'.. అని బయల్దేరిందో యువతి.. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబీకుల్లో ఆందోళన మొదలయ్యింది. 'నానీ పాలప్యాకెట్ తీసుకురా'.. బుజ్జిగాడిని కిరాణా షాపునకు పంపిందో తల్లి.. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబీకుల్లో ఆందోళన. ఇలా ఏటా వందల మంది చిన్నారులు, యువతులు ఇళ్లను వీడుతున్నారు. కొందరు చిన్న చిన్న కారణాలతో ఇళ్లను వదిలివెళ్తున్నారు. మాయమై కుటుంబసభ్యులకు మానని గాయమవుతున్నారు. తిరిగొస్తారనే చిరు ఆశ రూపంలో జీవితాంతం నిలిచిపోతున్నారు. నేడు వరల్డ్ మిస్సింగ్ డే సందర్భంగా 'సాక్షి' ప్రత్యేక కథనం.



మంచిర్యాలక్రైం:

మంచిర్యాల పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన ఓ బాలికను సమీప బంధువులు మాయ మాటలు చెప్పి హైదరాబాద్‌కు చెందిన ఓ బడా వ్యాపారి ఇంటి వద్ద పనిలో పెట్టించారు. కొంత కాలానికి ఆ వ్యాపారి బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడు. తమ స్నేహితులకు సైతం అవకాశం ఇవ్వాలని ఒత్తిడి తేవడంతో బాలిక వారి నుంచి తప్పించుకుని కుటుంబసభ్యుల వద్దకు చేరుకుంది. ఎవరికి చెప్పుకున్నా చేసేదేమీ లేక మౌనంగా ఉండిపోయింది.

> **మంచిర్యాల జిల్లా కోల్ బెల్ట్ ప్రాంతానికి చెందిన ఓ యువతికి సినిమా, సీరియల్స్‌లో ఛాన్స్ ఇప్పిస్తానని జిల్లాకు చెందిన ఓ మహిళ హైదరాబాద్ తీసుకెళ్లి పడుపు వృత్తిలోకి దింపినట్లు సమాచారం.**

పిల్లల అక్రమ రవాణా..

మిస్సింగ్ కేసుల నమోదును బట్టి చిన్న పిల్లల అక్రమ రవాణా పెద్ద ఎత్తున జరుగుతోందనే ఆరోపణలున్నాయి. ఇప్పటివరకు జరిగిన ఆదృశ్యమైన కేసులో 5నుంచి 18 సంవత్సరాల వయసు కలిగిన వారు అక్రమనకు గురవుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడిజిల్లాలో ఈ నాలుగేళ్లలో సుమారు 80 మంది చిన్నారుల ఆచూకీ లభించలేదు.

...న
...పోతు
...లిద్దరూ
...మ్మలం తీసుకొని
...కొంత కాలం
...మ్మేస్తున్నట్లు ఆరోప
...ట్లు సమాచారం.

...ా 299 మందిని గుర్తించారు.
...చూకీ నేటికీ లభించలేదు.
...4 మిస్సింగ్ కేసులు నమోదు కాగా
...ఆచూకి లభించింది. 77 మంది ఆచూకీ
...లేదు.
...3 మిస్సింగ్ కేసులు కాగా 309 మందిని
...ఇంకా 47 మంది ఆచూకీ లభించలేదు.

ప్రత్యేక దృష్టి సారించాలి...


పోలీసు అధికారులు, ఐసీడీఎస్ అధికారులు సమన్వయంతో మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. పిల్లల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి చిన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి, పాఠశాలలకు పంపేలా చర్యలు తీసుకోవాలి. ఇతర జిల్లాల మాదిరిగా 'యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యునిట్' ఓ ప్రత్యేక బృందం మనజిల్లాలో పనిచేయాలి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యునిట్‌ను రామగుండం కమిషనరేట్ పరిధిలోను ఏర్పాటు చేయాలి.

నాలుగు నెలలైంది జాడ లేదు...


రాము (ఫైల్)

ఈ చిత్రంలో కనిపిస్తున్న వేముల రాము (40) మంచిర్యాలకు చెందిన వ్యక్తి ఈయన మంచిర్యాల పట్టణంలోని క్లబ్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తుండేవాడు. ఏప్రిల్ 17న ఇంట్లో నుంచి పనికని వెళ్లి తిరిగి రాలేదు. అప్పటినుంచి ఇప్పటికీ ఆయన భార్య జానకి ఆచూకీ కోసం వెతుకుతూనే ఉంది. మంచిర్యాల పోలీస్ స్టేషన్లో రాముపై ఏప్రిల్17న మిస్సింగ్ కేసు నమోదైంది. రాముకు ఓ వివాహితతో అక్రమ సంబంధం ఉన్నట్టు తెలిసింది. ఆమె అడ్రస్ తెలుసుకుని తిరుగుతున్నా దొరకడం లేదు. పోలీసులు పట్టించుకోవాలని జానకి కోరింది.

కంటిమీద కునుకు లేకుండా తిరుగుతున్నాం..


సునిత (ఫైల్)

సాతి సునిత (29) మా చెల్లి 2017 జూన్ 3న ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఎటు వెళ్లిందో దొరకడం లేదు. అక్కడా, ఇక్కడా కనిపించిందని కొంత మంది చెబితే మూడు నెలల నుంచి కంటిమీద కునుకు లేకుండా తిరుగుతున్నాం. జూన్ 7న మంచిర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాం. నా చెల్లి కలలోకు వచ్చి అన్నయ్యా కాపాడు.. అంటూ కేకలు పెడుతోంది. మా చెల్లి ఆచూకీ కనిపిస్తే చెప్పాలని మందమర్రికి చెందిన వెంకటస్వామి కోరుతున్నారు.

దేవుడే కాపాడాలి...


బెన్‌హర్, బాధితుడు

నా భార్య అముల్య (25)ఆమె అనాథ ఎవరూ లేరని వివాహం చేసుకున్నాను. 2017 జూలై 1న ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆమె కోసం తిరగని ఊరంటూ లేదు. తిరిగితిరిగి తరాసుకచ్చినం. ఇక ఆమె ఎక్కడున్నా దేవుడే కాపాడాలి. మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. పోలీసులు కొంచెం చొరవ చూపితే తప్పిపోయిన నా భార్య నాకు దక్కుతుంది అని బెన్‌హర్ వాపోతున్నాడు.

గాలింపు చర్యలు చేపట్టాం...



జిల్లాలో తప్పిపోయిన వారి కోసం ఇతర రాష్ట్రాలకు జిల్లాల పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇచ్చాం. కుటుంబీకులు ఇచ్చిన సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపడుతున్నాం. ఇతర జిల్లాలకు రాష్ట్రాలకు వెళ్లి తలదాచుకుంటున్నారు. చిన్నపిల్లల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. **– ఎస్.జాన్‌వెస్లీ, డీసీపీ, మంచిర్యాల**

ఏడున్నవ్ బిడ్డా !


పోశెట్టి ఫైల్‌ఫోటో


కుంటాల(ముథోల్): కాలకృత్యాల కోసం ఏడాది క్రితం ఇంటి నుంచి వెళ్లిన కుమారుడి ఆచూకీ నేటికీ లభించకపోవడంతో ఆ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుంటాలకు చెందిన లక్ష్మీ, ఫిరంగీ రెండో కుమారుడు పోశెట్టి. పుట్టుకతోనే చెవిటి, మూగ. కాలకృత్యాలకని వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబీకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా బస్సుల్లో, ఆటోల్లో, బస్టాండ్లలో, రైల్వేస్టేషన్‌లో పోశెట్టి ఆచూకీ కోసం ఫోటోతో పాటు ఫోన్ నంబర్‌ను అతికించారు. ఇప్పటివరకు తమ కొడుకు ఆచూకీ లభించలేదని కుటుంబసభ్యులు వాపోతున్నారు.

ఆచూకీ దొరకలేదు


రాజమల్లు కుటుంబీకులు

భీమిని(బెల్లంపల్లి): భీమిని మండలం ఖర్జీభీంపూర్ గ్రామానికి చెందిన నల్లంగుల రాజమల్లు(60) గతేడాది మార్చిలో తన చిన్న బిడ్డ ఇంటికని ర్యాలీగడ్‌పూర్‌కు వెళ్లాడు. తిరిగి వచ్చే క్రమంలో రామగిరి ప్యాసింజర్ అనుకుని మహారాష్ట్రకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి తప్పిపోయినట్లు వారి కుటుంబీకులు తెలిపారు. మహారాష్ట్రలోని తెలిసిన వారింటికి వెళ్లి వెతికినప్పటికీ ఎక్కడా ఆచూకీ దొరకలేదు. మా బంధువుల ఇళ్లకు వెళ్లినప్పటికీ అక్కడికి కూడా రాలేదన్నారు. చేసేదేం లేక భీమిని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. అయినా ఇప్పటి వరకు ఏమయ్యాడో, ఎక్కడ ఉన్నాడో తెలియక బాధపడుతున్నాం. ఇకనైనా వస్తాడన్న ఆశతో ఎదురుచూస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

ఊరించిన కారు మబ్బులు


ఖానాపూర్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర ఆలయ సమీపంలో కమ్ముకున్న మేఘాలు

ఖానాపూర్: నాలుగు రోజుల తుఫాన్ కారణంగా వాతావరణం చల్లబడింది. దీంతో మేఘాలు కమ్ముకుంటున్నాయి. అదిగో పులి ఇదిగో తోక అనే తరహాలో మేఘాలు కమ్ముకుంటున్నా వర్షం మాత్రం రావడం లేదు. మేఘాలను చూసి ఎంత పెద్ద వర్షం పడుతుందోనని ఆశగా ఎదురు చూసే రైతులకు మేఘాలు ఉరించి ఊసురు మనిపిస్తున్నాయి. మంగళవారం మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో మేఘాలు కమ్ముకున్నాయి. దీంతో మేఘాల సుందర దృశ్యాలను పలువురు సెల్‌ఫోన్‌లు, కెమెరాలో బంధించారు.


పడవల సహాయంతో వాగు దాటుతున్న ప్రయాణీకులు

మత్తడి దూకిన 'నీల్వాయి'


ప్రాజెక్టు మత్తడి నుంచి వాగులోకి వెళ్తున్న వరద నీరు

వేమనపల్లి(బెల్లంపల్లి): ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు నీల్వాయి ప్రాజెక్టు నిండింది. మంగళవారం తెల్లవారు జాము నుంచి ప్రాజెక్టు మత్తడి అలుగు వెళ్లింది. దీంతో మత్తడికి అతి సమీపంలో ఉన్న నీల్వాయి వాగులోకి భారీగా వరద పోటెత్తింది. వాగులో ప్రయాణికులు దాటేందుకు ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన దూదిపింజలా కొట్టుకుపోయింది. మండలంలోని సుమారు 25 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ప్రయాణీకుల ప్రైవేట్ వాహనాలలో వాగు వద్దకు చేరుకుంటున్నారు.

పడవ ప్రయాణమే దిక్కు..

మంగళవారం మద్యాహ్నం నుంచి నీల్వాయివాగులో పడవ ప్రయాణమే దిక్కయ్యింది. వాగులో వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో పోలీసుల సూచన మేరకు ఉదయం రాకపోకలు నిలిపివేశారు. దీంతో సుమారు 250 మంది ప్రయాణీకులు పొద్దస్తమానం వాగు వద్దే వేచి చూడాల్సి వచ్చింది. పట్టణ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే ఉపాధ్యాయులు వాగు వద్దకు చేరుకుని పడిగాపులు కాశారు. మధ్యాహ్నం వరకు వేమనపల్లి, కల్మలపేటకు చెందిన జాలరుల సహాయంతో పడవలు ఏర్పాటు చేశారు. వరదను దృష్టిలో ఉంచుకుని కేవలం నలుగురిని మాత్రమే పడవల్లో దాటించాలని నీల్వాయి ఎస్సై భూమేష్ సూచించారు.

ఉప్పొంగిన వాగులు..


వంతెన దాటి వస్తున్న ప్రయాణికులు

కోటపల్లి(చెన్నూర్): కోటపల్లి మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఎదులబంధంలోని తూతుతుంగ ప్రాజెక్టులో వరద నీరు చేరడంతో లో లెవల్ కాజ్ వే వంతెన మీదుగా ఉధృతి ఎక్కువగా పెరిగి పొంగి ప్రవహిస్తోంది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చెరువు ఆయకట్టు పొలాలు నీట మునిగి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



న్యూస్ బాక్స్

ఏఐటీయూసీ మీద నమ్మకంతోనే చేరికలు

- కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య



సంఘంలో చేరుతున్న వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న సమ్మయ్య

శ్రీరాంపూర్(మంచిర్యాల): ఏఐటీయూసీ మీద నమ్మకంతోనే కార్మికులు చేరుతున్నారని ఆ సంఘం కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచీ సెక్రెటరీ కొట్టె కిషన్‌రావు అన్నారు. ఆర్కే 7 గనిపై మంగళవారం నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో పలు వురు కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీబీజీకేఎస్ ఎన్నికల హామీలు విస్మరించిందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలమైందన్నారు. వారసత్వం పేరు చెప్పి ఓట్లు వేయించుకుని కార్మికులను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ నెరువెట్ల మల్లేశ్, పారుపెల్లి రాజేందర్, లక్ష్మణ్‌రావు, రేగుల శంకర్, లింగయ్య, సారయ్య, పెద్దన్న, ప్రతాప్, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కలవేని శ్యాం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై సమీక్ష

శ్రీరాంపూర్(మంచిర్యాల): అక్టోబర్ 5న నిర్వహించనున్న గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణపై శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎం పీవీ సత్యనారాయణ మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తన ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్థ వ్యాప్తంగా ఎక్కువ మంది ఓటర్లు ఉన్న ఏరి యా కావడంతో శ్రీరాంపూర్‌లో ఎన్నికల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. పోలిం గ్ బూతుల్లో సౌకర్యాలు బాగుండాలన్నా రు. ఓటర్ల లిస్టును సిద్ధం చేసుకోవాలన్నా రు. మార్పులు చేర్పులు ఉంటే సరి చేసుకోవాలన్నారు. గనుల ఆవరణలో ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఎన్నికల నిర్వాహణలో భాగంగా అన్ని సంఘాలతో మంచి పారిశ్రామిక సంబంధాలు పెంచుకోవాలన్నారు. సమావేశంలో డీజీఎం(పర్సనల్) చిత్తరంజన్‌కుమార్, ఏజీఎం ఫణి, ఏజెంట్లు విజయభాస్కర్‌రెడ్డి,మదుసూధన్, ఓసీపీ పీఓ కవీంద్రుడు పాల్గొన్నారు.

సింగరేణికి ఓసీపీలే వెన్నెముక

శ్రీరాంపూర్(మంచిర్యాల): సింగరేణి సంస్థకు ఓసీపీ గనులే వెన్నెముక అని టీబీజీకేఎస్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్టు గనిపై మంగళవారం నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఉత్పత్తి, ఉత్పాదకతకు అనుగుణంగా ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. వేజ్‌బోర్డు సాధిం చడం చేతకాని సంఘాలు నేడు తాము సింగరేణిలో హక్కులు సాధిస్తుంటే విమర్శి స్తున్నాయన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి అంశాన్ని పరిష్కరించామన్నారు. సమావేశంలో యూనియన్ నాయకులు బంటు సారయ్య, బండి రమేశ్, అశోక్, రాజేశం, వెంకటర్‌రెడ్డి, అమ్జత్‌అలీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్వార్టర్లు పూర్తయ్యేదెన్నడో..!

- నత్తనడకన ఎస్టీపీపీ క్వార్టర్ల నిర్మాణం
- విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమై ఏడాది
- 483 క్వార్టర్లకు వంద మాత్రమే పూర్తి
- నిర్మాణ దశలోనే 383 క్వార్టర్లు
- పట్టించుకోని సింగరేణి అధికారులు



నిర్మాణ దశలో క్వార్టర్లు



ఎల్లర్ల దశలో క్వార్టర్ల నిర్మాణాలు

జైపూర్(చెన్నూర్): జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ)కి చెందిన క్వార్టర్ల నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 1200 మెగావాట్ల ప్లాంట్‌లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల సౌకర్యార్థం నిర్మిస్తున్న క్వార్టర్ల పనులు అడుగు ఒక ముందుకు.. రెండడుగులు వెనక్కు అన్న చందంగా జరుగుతున్నాయి. ఎస్టీపీపీలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమై ఏడాది గడుస్తున్నా.. క్వార్టర్ల పనులు మాత్రం ఇంకా పూర్తికాకపోవడం గమనార్హం. ఎస్టీపీపీ నిర్వహణ బాధ్యతలను మూడేళ్లపాటు జర్మనీకి చెందిన స్టీగ్ అనే ప్రైవేట్ కంపెనీకి అప్పగించారు. ఆ కంపెనీ అధికారులతో పాటు సింగరేణి అధికారులు ఎస్టీపీపీలో విధులు నిర్వహిస్తున్నారు. ఎస్టీపీపీ ఉద్యోగుల సౌకర్యార్థం రూ.100 కోట్లతో మూడు విభాగాలుగా క్వార్టర్ల నిర్మాణాలు చేపట్టారు. ఉన్నతాధికారుల కోసం ఆధునిక సౌకర్యాలతో కూడిన ఎం–ఏ మోడల్‌లో 10, ఎం–బీ మోడల్‌లో మధ్యతరగతి ఉద్యోగులకు 192, ఎం–సీ మోడల్‌లో కిందిస్థాయి ఉద్యోగుల కోసం 280 క్వార్టర్లను నిర్మిస్తున్నారు. అదేవిధంగా సంస్థ జనరల్ మేనేజర్ కోసం ప్రత్యేకంగా భవనం నిర్మిస్తున్నారు. మొత్తం 483 క్వార్టర్లు నిర్మిస్తుండగా ఇప్పటివరకు వంద మాత్రమే పూర్తయ్యాయి. ఇందులో కేవలం 60 క్వార్టర్లనే ప్రస్తుతం వినియోగిస్తున్నారు. ఇంకా 383 క్వార్టర్ల నిర్మాణం పూర్తికావాల్సి ఉంది.

మూడేళ్లుగా సా..గుతున్నాయి..

ఎస్టీపీపీలో క్వార్టర్ల నిర్మాణ పనులు మూడేళ్లుగా సాగుతున్నాయి. వాస్తవానికి పవర్‌ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తి చేసేనాటికే ఈ క్వార్టర్ల నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉంది. కానీ ఎస్టీపీపీలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమై ఏడాది గడుస్తున్నా ఇంకా నిర్మాణ దశలోనే ఉన్నాయి. మూడేళ్ల క్రితం క్వార్టర్ల నిర్మాణ పనులు ప్రారంభించగా.. మొదట్లో ఇసుక సమస్య తలెత్తడంతో కొంతకాలం పనులకు ఆటంకం కలిగింది. క్వార్టర్ల నిర్మాణాలు పూర్తికాకపోవడం వల్ల ప్లాంట్‌లో పనిచేసే అధికారులు, ఉద్యోగులు ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలా వీరు వచ్చిపోయే సమయంలో ప్రమాదాలబారిన పడుతున్న సంఘటనలున్నాయి. మంచిర్యాలలో నివాసం ఉంటున్న స్టీగ్ కంపెనీకి చెందిన ముగ్గురు ఇంజనీర్లు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు.

నాణ్యత గాలికే..!

ఎస్టీపీపీలో నిర్మిస్తున్న క్వార్టర్లు ఎక్కువ కాలం నిలిచేలా కనిపించడం లేదు. కాంట్రాక్టర్ పూర్తిస్థాయిలో న్యాణతా ప్రమాణాలు పాటించకపోవడం, త్వరగా పూర్తికావాలన్న సింగరేణి అధికారుల తొందరపాటుతో నాణ్యతలోపిస్తోంది. కాంట్రాక్టర్ నాసిరకమైన ఇసుక, కంకర వినియోగించడం, వాటర్‌క్యూరింగ్ సక్రమంగా చేపట్టకపోవడంతో ఇప్పుడే పగుళ్లు వస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం

క్వార్టర్ల నిర్మాణ ప నుల్లో కొంత జా ప్యం జరిగింది వా స్తవమే కాని ప్రస్తు తం నిర్మాణ పనుల ను వేగవంతం చే శాం. కొన్ని క్వార్ట ర్ల నిర్మాణ పనులు తు ది దశకు చేరాయి. డిసెంబర్ నాటికి అ న్ని విభాగాల క్వార్టర్లు పూర్తి చేస్తాం. ఎస్టీపీపీ ఉద్యోగులు డిసెంబర్‌లో క్వార్టర్లు కేటాయించి డిసెంబర్ నుంచి ఇక్కడే నివాసం ఉండేలా చర్యలు చేపడుతున్నాం.

-రాజేశ్, ఎస్టీపీపీ జీఎం జైపూర్

ఏఐటీయూసీని గెలిపిస్తే కాంట్రాక్టీకరణే

కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి



ఎస్సార్పీ 3 గనిపై మాట్లాడుతున్న కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి

శ్రీరాంపూర్(మంచిర్యాల): గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపిస్తే సింగరేణి పూర్తిగా కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణ అవుతుందని టీబీజీకేఎస్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎస్సార్పీ 3 గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ హయాంలో గోల్డెన్‌హ్యాండ్ షేక్ పథకం, డిస్మిస్‌ల పేరుతో 35 వేల మందిని పోగొట్టారన్నారు. మరోసారి గెలిస్తే పూర్తిగా అవుట్‌సోర్సింగ్ చేస్తారని హెచ్చరించారు. వారసత్వ ఉద్యోగాలు పోగొట్టిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు. 10వ వేతన ఒప్పంద సాధనలో జాతీయ సంఘాలు విఫలమయ్యాయయన్నారు. ఏడు రోజుల పని దినాలకు జాతీయ సంఘాలు ఒప్పుకొనివస్తే సింగరేణిలో ఆందోళనలు చేస్తామన్నారు. వారసత్వ ఉద్యోగాల కల్పనకు సీఎం కృషి చేస్తున్నారని వెల్లడించారు. సమావేశంలో యూనియన్ నాయకులు బంటు సారయ్య, వీరభద్రయ్య, మహిపాల్‌రెడ్డి, కాశీరావు, చంద్రయ్య, మల్లేశ్, లింగారావు, గోపాల్‌రెడ్డి, ఫిట్ సెక్రెటరీలు గోప్య, రమేశ్, రాజయ్య, సంజీవ్ పాల్గొన్నారు.

ఆ సంఘాలను మళ్లీ గెలిపిస్తే వినాశనమే...

- హెచ్‌ఎమ్మెస్ ఉపాధ్యక్షుడు పేరం రమేశ్



మాట్లాడుతున్న పేరం రమేశ్

శ్రీరాంపూర్(మంచిర్యాల): సింగరేణిలో ఇప్పటివరకు గెలిచిన ఏఐటీయూసీ, టీబీజీకేఎస్, ఐఎన్టీయూసీలను మళ్లీ గెలిపిస్తే కంపెనీ వినాశనం అవుతుందని హెచ్‌ఎమ్మెస్ శ్రీరాంపూర్ బ్రాంచి ఉపాధ్యక్షుడు పేరం రమేశ్ అన్నారు. మంగళవారం ఆయన శ్రీరాంపూర్ ఓసీపీపై జరిగిన గేట్ మీటింగ్‌లో కార్మికులనుద్దేశించి మాట్లాడారు. కార్మికుల హక్కులను ఈ సంఘాలు గెలిచిన తరువాత ఒక్కొక్కటిగా పోగొట్టుకుంటూ వచ్చాయన్నారు. టీబీజీకేఎస్ గత ఐదేళ్లలో సాధించింది శూన్యమన్నారు. వారసత్వ ఉద్యోగాల పేరుతో మోట్లు దండుకొని మరోసారి గెలువాలని కుట్రలు చేసి తప్పుడు డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్ ఉత్తర్వులు ఇప్పించారన్నారు. వారసత్వ ఉద్యోగాలు వస్తే మెడికల్ అన్‌ఫిట్ కేసుల్లో తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశంతో కొందరు కోర్టులో కేసు గెలువకుండా చేశారని ఆరోపించారు. కంపెనీ లాభాలను ఈ సారి తక్కువ చేసి చూపెడుతున్నారని పేర్కొన్నారు. గత సంవత్సరం 60 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి రూ.1016 కోట్ల లాభం వస్తే.. ఈసారి 63 మిలియన్ టన్నులకు రూ.398 కోట్ల లాభమే వచ్చిందంటూ కార్మికులకు లాభాల వాటా తగ్గించేందుకు కుట్ర జరుగుతోందన్నారు. హెచ్‌ఎమ్మెస్‌ను ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ బ్రాంచి సెక్రెటరి తిరుపతిగౌడ్, ఫిట్ సెక్రెటరి కాల్వ శ్రీనివాస్, నాయకులు రాజేంద్రప్రసాద్, సతీశ్, సత్తయ్య, ఎన్‌వీ.రావు, సత్యనారాయణ, మీస కొమురయ్య పాల్గొన్నారు.

డబ్బుల మాయంపై విచారణ చేపట్టాలి

శ్రీరాంపూర్(మంచిర్యాల): ఆర్కే న్యూటెక్ గనిలో ఆలయ కమిటీ డబ్బుల మాయంపై విచారణ చేయాలని హెచ్‌ఎమ్మెస్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు పేరం రమేశ్, నాయకులు అశోక్‌రెడ్డి తదితరులు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆలయ కమిటీ బ్యాంక్ ఖాతా నుంచి రూ.60 వేలు మాయమయ్యాయని పేర్కొన్నారు. పూజారికి రూ.8 వేల వేతనానికి రూ.18వేలు చెల్లిస్తున్నట్లు స్టేట్‌మెం ట్‌లో తెలుస్తోందన్నారు. ఇలా ఆరు నెలల పాటు జరిగిందని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లెక్క తేలుతుందని భయపడి గత నెల రూ. 30 వేలు ఖాతాలో జమ చేశారని వెల్లడించారు. పూర్తి విచారణ చేపట్టాలన్నారు.

డ్రైవింగ్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

తాండూర్(బెల్లంపల్లి): సింగరేణి సేవా సమితి బెల్లంపల్లి ఏరియా ఆధ్వర్యంలో మాదారం టౌన్‌షిప్‌లో నిర్వహించనున్న మోటార్ డ్రైవింగ్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఏరియా డీవైజీఎం(పర్సనల్) జె.కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. కార్మిక కుటుంబాల మహిళల కోసం ఈ మోటారు డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 10వ తరగతి పూర్తి చేసుకున్న వారు ఈ శిక్షణకు అర్హులని వెల్లడించారు. ఆసక్తిగలవారు సెప్టెంబర్ 4లోపు గోలేటి జీఎం కార్యాలయం పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

బొగ్గు గనుల్లో ఎన్నికల సందడి

కోల్‌బెల్ట్ ప్రాంత ప్రతినిధులకు సవాల్‌గా మారనున్న గుర్తింపు సంఘం ఎన్నికలు
టీబీజీకేఎస్ గెలిస్తేనే జనరల్ ఎన్నికల్లో సీట్ల కేటాయింపులు
ఎన్నికలపై కార్మికుల చర్చోపచర్చలు • నేడు ఓటర్ల జాబితా విడుదల



సింగరేణి కార్మికులు

సింగరేణి(కొత్తగూడెం):

రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఈ గెలుపోటములే ప్రధానంగా మారనున్న క్రమంలో ముఖ్యమంత్రి సింగరేణి ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎంపీలు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించారు. ఎన్నికలకు సంబంధించిన రిపోర్టును ఏరోజుకారోజు వివరించాలని కూడా సూచించినట్లు తెలిసింది. బుధవారం యాజమాన్యం ఓటర్ల జాబితాను ప్రకటించనుంది. ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని సెప్టెంబర్ 6 లోపు తెలిపిన తరువాత ఈ ప్రజాప్రతినిధులు రంగంలోకి దిగి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు సమాచారం. ఒక్కొక్క ఏరియాకు ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు, ఇద్దరు మంత్రులను ప్రచార బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. దీంతోపాటు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలు కూడా ఎన్నికల బాధ్యులను నియమించాయి.

సింగరేణిలో అక్టోబర్ 5న జరుగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయా ఏరియాల ప్రజాప్రతినిధులకు బాధ్యతలను అప్పగించింది. ఆయా ఏరియాల్లో విజయం చేకూరేలా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. సింగరేణి వ్యాప్తంగా ఆరు జిల్లాల్లోని ప్రజాప్రతినిధులకు ఒక సవాల్‌గా మారింది. బుధవారం ఓటర్ల జాబితా ప్రకటించనుండటంతో గనుల్లో ఎన్నికల సందడి మొదలైంది.

వీరి బాటలోనే హెచ్‌ఎంఎస్ కూడా అడుగులు వేస్తుంది. మంత్రులు, నాయకులు, ఎమ్మెల్యేలు, అది నాయకులు ప్రచారానికి వస్తున్న నేపథ్యంలో యూనియన్ నాయకుల్లో ఆశలు పెరుగుతున్నాయి. సింగరేణిలో తమ యూనియనే గెలుస్తుందంటే, తమకే అన్ని ఏరియాల్లో బలం ఉందని చెప్పుకునే స్థాయికి నాయకులు చేరారు.

చర్చనీయాంశంగా గుర్తింపు ఎన్నికలు


సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి టీబీజీకేఎస్ విజయం సాధిస్తుందంటే, కాదని మరికొందరు అంటున్నారు. ఇవన్ని ఏం కాదు ఈసారి ఎన్నికల్లో ఎవరికీ కాకుండా ఒక కొత్త యూనియన్‌కు అవకాశం ఇద్దామని మరికొందరు కార్మికులు చర్చించుకుంటున్నారు. కార్మికులను ఎవరిని మందలించినా ఎన్నికలపైనే చర్చో పచర్చలు సాగుతున్నాయి.

మార్పు కోరుతున్న కార్మికులు

సింగరేణిలో గతంలో జరిగిన ఎన్నికల్లో నాలుగు పర్యాయాలు జాతీయ సంఘానికి పట్టం కట్టగా, ఒకసారి ప్రాంతీయ కార్మిక సంఘానికి పట్టం కట్టారు. ఒక యూనియన్ గాంధేయవాద సిద్ధాంతం కాగా, మరొక యూనియన్ వామపక్షాల యూనియన్, తెలంగాణలో అతిపెద్ద సంస్థయిన సింగరేణిలో ఆంధ్రా పాలకుల నిరంకుశపాలనకు విముక్తి పేరుతో కార్మికులు ఓట్లతో ఎన్నికైన సంఘం అంతర్గత కలహాలతో కాలం గడిపిందని, ఈసారి వారెవరికీ కాకుండా కొత్త యూనియన్‌కు పట్టం కట్టాలని కార్మికవర్గం ఆలోచిస్తుంది. నిత్యం కార్మికుల పక్షాన ఉంటూ ఏ రాష్ట ప్రభుత్వంతో సంబంధాలు లేకుండా, కార్మికుల సమస్యలే తమ సమస్యలుగా భావించి, వారసత్వ ఉద్యోగాలు, కార్మికులకు సొంత ఇల్లు పథకం అమలు చేస్తారని పూర్తి స్థాయిలో హామీలు ఇచ్చే వారికి ఓట్లు వేద్దామని కార్మికులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

2012లో ఎవరి బలం ఎంత?

- 1998లో సింగరేణిలో గుర్తింపు సంఘం మొదటిసారిగా జరిగాయి. మొదటి, రెండో దఫా (2001)లో కూడా ఏఐటీయూసీ ఐఎన్‌టీయూసీపై విజయం సాధించింది.
- 2003లో ఏఐటీయూసీపై ఐఎన్‌టీయూసీ విజయం సాధించింది.
- 2007లో తిరిగి ఏఐటీయూసీ గెలిచింది.
- 2012లో మాత్రం టీబీజీకేఎస్ గెలిచింది. మొత్తం 11 ఏరియాలలో 2 ఏరియాలు ఏఐటీయూసీ, 2 ఏరియాలు ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్ 2 ఏరియాల్లో విజయం సాధించగా, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం 5 ఏరియాల్లో విజయం సాధించి గుర్తింపు సంఘంగా ప్రాతినిధ్యం వహించింది.



పరిసరాల పరిశుభ్రతకు పాటు పడాలి

జీఎం విజయబాబు



చెత్తను తొలగిస్తున్న జీఎం విజయబాబు

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): పరిసరాల పరిశుభ్రతలో సింగరేణి సంస్థలోనే ఏరియాను నంబర్‌వన్‌గా నిలపాలని ఆర్జీ–2 జీఎం విజయబాబు పేర్కొన్నారు. మంగళవారం ఓసీపీ–3 కృషిభవన్‌లో ఏర్పాటు చేసిన స్వచ్ఛ పక్వాడలో పాల్గొన్నారు. డాయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లు, కార్మిక వాడల్లో పరిశుభ్రతా పక్షోత్సవాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పరిసరాల పరిశుభ్రతతోనే కార్మిక కుటుంబాలు ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. కృషిభవన్‌లో పిచ్చిమొక్కలను తొలగించారు. కార్మికులందరిచే స్వచ్ఛ పక్వాడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి రమేష్, ఎస్ఓటూ జీఎం రవీందర్, ఎఎస్ఓ కరుణాకర్, డీజీఎం పర్సనల్ ఎన్‌వీరావు, ఓసీపీ–3 డీజీఎం బండి వెంకటయ్య, పీఈ దుర్గాప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ రాముడు, సీనియర్ పీఓ చంద్రమౌళితో పాటు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే జీడీకే–7ఎల్ఈపీ గనిలో స్వచ్ఛ పక్వాడ నిర్వహించారు. కార్యక్రమంలో గని మేనేజర్ నర్సింహారావు, ఎస్ఎస్ఓ జానకిరాం, సేఫ్టీ అధికారి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజానికి కృషి

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): కాలుష్య రహిత సమాజం కోసం సింగరేణి ఉద్యోగులు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జీఎం కొండయ్య కోరారు. భూపాలపల్లి ఏరియాలో కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండవ రోజు స్వచ్ఛ్ పక్వాడను చేపట్టారు. ఏరియాలోని కేటీకే 1వ గనిలో పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించగా, సుభాష్ కాలనీలోని స్కాట్ డెన్‌లో సింగరేణి అధికారులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణివ్యాప్తంగా హరితహారం కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియాలో అత్యధికంగా 13 లక్షల మొక్కలను నాటడం, పంపిణీ చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం పద్మనాభరెడ్డి, ఏరియా పర్సనల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

సీఐటీయూను గెలిపించాలి

గోదావరిఖని (పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో అక్టోబర్ 5న జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూను గెలిపించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. మంగళవారం జీడీకే–11వ గనిపై ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అవకాశవాద సంఘాలను ఓడించాలన్నారు.

సింగరేణి కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్నామని, 6వ వేతన ఒప్పందంలో మూడు ఇంక్రిమెంట్లు సాధించి పెట్టామని తెలిపారు. కొన్ని సంఘాలు కోట్ల రూపాయలు కుమ్మరించి మరోసారి కార్మికులను మోసం చేయడానికి వస్తున్నాయని, అలాంటి సంఘాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సీఐటీయూను ఆదరించి గెలిపిస్తే మరిన్ని హక్కులు సాధిస్తామన్నారు. ఈ గేట్‌మీటింగ్‌లో ఆర్జీ–1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, ఉద్దెమారి కనకయ్య, గోపగాని మల్లయ్య, ఎం.రామన్న, ఆనందం, టి.రాజేశం, ఎస్.కొమురయ్య, జి.మొగిళి, చంద్రయ్య, పి.మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనే ధ్యేయం

ట్యూబస్ అధ్యక్షుడు కామిని రాజేశం

రామగిరి(సెంటినరీకాలనీ): కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పాటు చేసిన యూనియన్ తెలంగాణ బహుజన ఎంప్లాయీస్ యూనియన్ మాత్రమేనని ఆ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కామిని రాజేశం అన్నారు. మంగళవారం ఆర్జీ–3 డివిజన్‌లోని ఓసీపీ–2 ప్రాజెక్టులో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ గుర్తింపు ఎన్నికల్లో గెలుపొందిన యూనియన్ కేవలం తమ స్వప్రయోజనాల కోసమే పాటు పడిందని కార్మికుల పక్షాన ఏనాడు పని చేయలేదన్నారు. సమావేశంలో నాయకులు నూనె రాజేశం, కండె రాజన్న, శంకర్‌తో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మెరుగైన వేజ్ బోర్డు సాధిస్తాం

హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

రెబ్బెన(ఆసిఫాబాద్): బొగ్గు గని కార్మికులకు ప్రయోజనం చేకూరే రీతిలో మెరుగైన వేజ్‌బోర్డును సాధించి తీరుతామని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి ఏరియా లోని కైరిగూడ ఓసీపీలో హెచ్ఎస్ఎం ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 10వ వేజ్ బోర్డులో మెరుగైన ఒప్పందం కోసం 8 దఫాల చర్చలు జరిపామన్నారు. పెన్షన్‌తో పాటు సీఎంపీఎఫ్ నిధిని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణలో భాగంగా యాజమాన్యం 7 రోజుల పనిదినాల ప్రవేశపెట్టే యోచనలో ఉందని దాన్ని హెచ్‌ఎంఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. అలాగే సింగరేణిలో పని చేస్తూ అన్‌పిట్ అయిన ఆపరేటర్లు, మైనింగ్ సర్దార్లు ఇతర టెక్నికల్ సిబ్బందికి సూటబుల్ జాబ్ ఇప్పించటంలో టీబీజీకేఎస్, ఏఐటీయూసీలు పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. పదోన్నతితో పాటు కార్మికుల ఇంక్రిమెంట్ సైతం అందేలా కృషి చేస్తామన్నారు. ఇప్పటి వరకు అన్ని యూనియన్లకు గుర్తింపు అవకాశం కల్పించిన కార్మికులు ఒక్కసారి హెచ్‌ఎంఎస్‌కు అవకాశం కల్పించాలని కోరారు. సుమారు 60 మంది కార్మికులు హెచ్‌ఎంఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కేంద్రకమిటీ నాయకులు మణిరాంసింగ్, జీవన్‌జోయల్, ఓజియార్, సుదర్శన్, అబ్దుల్ ఖాదర్, అమానుల్లాఖాన్, రీజియన్ నాయకులు గద్దల సత్యనారాయణ, మధూకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్



వెండితెర



మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర– జయ జానకి నాయక
ఏషియన్ శ్రీనివాస – ఫిదా
లక్ష్మి – అర్జున్‌రెడ్డి
మయూరి – నేనే రాజు నేనే మంత్రి
సీసీసీ...
తిరుమల(స్క్రీన్–1)– జయ జానకి నాయక
దేవి(స్క్రీన్–2) – అర్జున్‌రెడ్డి

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

- వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి రాంబాబు



మాట్లాడుతున్న రాంబాబు

నస్పూర్: మంచిర్యాల పట్టణంలో భూకబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం శ్రీరాంపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూకబ్జాలు విచ్చలవిడిగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కబ్జాలకు పాల్పడుతున్న అధికార పార్టీ నాయకులపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. భూకబ్జాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన నాయకులు, అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. తనపై వస్తున్న ఆరోపణలపై ఎమ్మెల్యే వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సంపత్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దేవి శ్రీ, ప్రధాన కార్యదర్శి నీర్ల పద్మ, పట్టణ అధ్యక్షుడు బెడ్డల లక్ష్మిరాజం పాల్గొన్నారు.

Zone Guide

నేడు బీజేపీ సమావేశం

మంచిర్యాలసిటీ: పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నేడు బీజేపీ జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి శశికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే సమావేశానికి పదాధికారులు హాజరుకావాలని కోరారు.

అటవీశాఖ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

మంచిర్యాలటౌన్: అటవీశాఖ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు నిర్వాహకుడు పెరమండ్ల అనిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 2 లోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 7780215772, 7794853367 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నేడు అవగాహన సదస్సు

మంచిర్యాలసిటీ: అటవీ శాఖ ఉద్యోగులకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నేడు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల సహాయక ప్రొఫెసర్, పోటీ పరీక్షల నిర్వాహకులు లోకు నరసింహం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థి సంఘాల నాయకుల ఆందోళన



నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

జన్నారం: మండలానికి డిగ్రీ కళాశాల ఏర్పాటుపై విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి హామీ ఇవ్వకపోవడం పట్ల విద్యార్థి సంఘ నాయకులు పాట్కూరి ప్రశాంత్, నందనకారి మహేశ్, మంద రాజేశ్ తదితరులు ఆందోళన చేపట్టారు. కడియంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వినతులు పట్టించుకోకుండా డిప్యూటీ సీఎం ఎలాంటి హామీ ఇవ్వకుండా వెళ్లడం బాధకరమన్నారు. లక్సెట్టిపేట సీఐ ప్రతాప్ ఆందోళనకారులను పక్కకు తీసుకెళ్లారు.

జిల్లాలో యూనివర్శిటీ ఏర్పాటు చేయాలి

మంచిర్యాలక్రైం/మంచిర్యాలసిటీ: మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు కలిపి యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని ఏబీవీపీ నాయకులు ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని కోరారు. ఈ మంగళవారం మంచిర్యాలకు వచ్చిన ఆయనను కలిపి వినతిపత్రం అందజేశారు. ఈ రెండు జిల్లాల డిగ్రీ, పీజీ కళాశాలలను శాతవాహన యూనివర్శిటీకి అనుబంధంగా మార్చేందుకు తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. న్యాక్ గుర్తింపు లేని శాతవాహనలో కలిపితే విద్యార్థులు నష్టపోతారన్నారు. కేయూలోనే కొనసాగించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బొలిశెట్టి అశ్విన్‌రెడ్డి, ప్రశాంత్‌బాబు, సాయిక్రిష్ణ, వంశీ తదితరులు ఉన్నారు.

కళాశాల భూసమస్య పరిష్కరించాలి

దండేపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భూసమస్య పరిష్కరించాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల అశోక్‌వర్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ కళాశాల పక్కా భవనం నిర్మిస్తున్న స్థలం కేసు కోర్టులో ఉందని తెలిపారు. ఈ సమస్య పరిష్కరించి భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయించాలన్నారు. అలాగే బీసీ వసతి గృహానికి పక్కా భవనం నిర్మించాలన్నారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు బోడకుంటి వెంకటేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు స్వామిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జైపాల్‌రెడ్డి, శివప్రసాద్, వెంకటేష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల చర్చలు సఫలం

- సమ్మె విరమణ



కార్మికులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ వసుంధర

మంచిర్యాలటౌన్: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు తలపెట్టిన సమ్మె విరమించారు. మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మామిడిశెట్టి వసుంధర, వైస్‌చైర్మన్ నల్ల శంకర్‌తో చర్చలు సఫలం కావడంతో సమ్మె విరమిస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ వచ్చే మున్సిపల్ సమావేశంలో వేతనాలు రూ.8వేలు నుంచి రూ.12వేలకు పెంచుతూ తీర్మానం చేసి హైదరాబాద్‌కు పంపిస్తామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. దీంతో సమ్మె విరమిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ, అధ్యక్షుడు గోగర్ల ఆశయ్య, ప్రధానకార్యదర్శి మాడుగుల తిరుపతి, కనకమ్మ, ఇంజనీరింగ్ సెక్షన్ కార్మిక సంఘం అధ్యక్షుడు జి.మురళీ, ఉపాధ్యక్షుడు గురువమ్మ, రవి, సలీం, శ్రీను, దిలీప్, నరేశ్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

మంచిర్యాలటౌన్: పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో తాగునీటి సమస్య తీర్చాలని కోరుతూ ఆ కాలనీ మహిళలు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీరు సరఫరా చేయాలని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెల్లడించారు. వినతిపత్రం అందించిన వారిలో కాలనీవాసులు అమిరిశెట్టి రాజు, పి.సూరయ్య, బి.మహేందర్, సాయికుమార్, సత్యం తదితరులు ఉన్నారు.

'పీఎస్ఆర్‌ను నిందించడం సరికాదు'

లక్సెట్టిపేట: మంచిర్యాలలో బయటపడిన భూకబ్జాలపై మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావును నిందించడం సరికాదని కాంగ్రెస్ మండల నాయకులు కొత్త వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక ఐబీ ఆవరణలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూకబ్జాలను మీడియా బయటపెట్టినందుకు టీఆర్ఎస్ నాయకులు ఇతరులను నిందించడం సరికాదన్నారు. కబ్జాదారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం

దండేపల్లి: సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోళ్ల రామన్న పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన విద్రోహదినం ప్రచార పోస్టర్లను మంగళవారం ఇక్కడ విడుదల చేశారు. రామన్న మాట్లాడుతూ పెన్షన్ ఉద్యోగి హక్కు అని అన్నారు. విద్రోహ దినం రోజున నల్ల బ్యాడ్జీలతో నిరసన, కలెక్టరేట్ వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో టీయూటీఎప్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చంద్రమౌళి, గిరిధర్, నాయకులు భిక్షపతి, రాజవేణు, సంతోష్, సతీష్, తిరుపతి పాల్గొన్నారు.

సిద్ధివినాయక జయహో..

నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బొజ్జగణపయ్య భక్తుల నుంచి ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. రోజుకో తీరుగా పూజలు నిర్వహిస్తూ ఏకదంతుడిని ప్రసన్నం చేసుకుంటున్నారు. అన్నదానాలు చేపడుతూ భక్తి చాటుకుంటున్నారు.



జన్నారం: భజనలు చేస్తున్న భక్తులు



హాజీపూర్: జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అన్నదానం



మంచిర్యాలఅర్బన్: విశ్వరూప వినాయకుడికి పూజలు



లక్సెట్టిపేట: గాంధీనగర్‌లో నైవేద్యాలు సమర్పణ..



దండేపల్లి: మట్టిగణపతికి భక్తుల పూజలు

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్మూ-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికళ్లలో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో **1966**లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. **1946**లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. **"Constitution Government in India"** గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న **22** భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ **360** ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. **"A Foreign Policy of India"** పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల **(SLP)** గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు **50%** రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3

Who is the new Chief Justice of India?



N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali


13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico





17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం

- 2018 నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేసేందుకు కృషి
- ప్రారంభోత్సవాల్లో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి
- తాండూర్‌లో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు హామీ



జన్నారంలో కళాశాల భవనాన్ని ప్రారంభిస్తున్న కడియం, ఇంద్రకరణ్‌రెడ్డి, రేఖానాయక్

జన్నారం/కాసిపేట: రాష్ట్రంలో పేద, బలహీన వర్గాలకు నాణ్యమైన ఉచిత విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. జన్నారం, కాసిపేట మండల కేంద్రాల్లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల భవనాలను ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. రాష్ట్రంలో కళాశాలలకు నూతన భవనాల నిర్మాణాలకు రూ.325 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 12 కాలేజీలకు నూతన భవనాల నిర్మాణాల కోసం ఒక్కోదానికి రూ.2.25 నిధులు మంజూరు చేశామన్నారు. కాంట్రాక్ట్‌లెక్చరర్‌లను రెగ్యులరైజ్ చేస్తూ జీవో నంబర్ 16 విడుదల చేస్తే కొందరు ఓర్వక కోర్టులో వ్యతిరేకంగా పిటిషన్ వేశారని అన్నారు. అయినప్పటికీ వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో రూ.18 వేలు ఉన్న వేతనాలను రూ.37 వేలకు పెంచారని చెప్పారు. అధ్యాపకుల కృషి, ప్రభుత్వం సౌకర్యాలు కల్పించడం వల్ల రాష్ట్రంలో 60 వేలమంది అదనంగా విద్యార్థులు పెరిగారన్నారు. దూరప్రాంతాల నుంచి కాలేజీలకు వచ్చే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అమలయ్యేలా సీఎం మాట్లాడి కృషి చేస్తానని అన్నారు. పేద విద్యార్థులకు ఉచిత, నాణ్యమైన విద్యను అందించినప్పుడే అభివృద్ధి జరుగుతుందని, ఆ దిశగా విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయడానికి సీఎం కృషి చేస్తున్నారని వివరించారు. జూలై 2018 వరకు లక్ష ఉద్యోగాల భర్తీ పూర్తి చేస్తామని, అప్పటివరకు వరుసగా నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పారు. తాండూర్‌లో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కోరగా.. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కాసిపేట కస్తూరిబా పాఠశాలకు రోడ్డులేక ఇబ్బందులు పడుతున్నామని, పాఠశాల ఆవరణలో బురద అవుతోందని విన్నవించగా.. రోడ్డు మంజూరు చేయాలని, పాఠశాల ఆవరణలో సీసీ వేయాలని కలెక్టర్‌కు సూచించారు. అలాగే రెండంతస్థుల నూతన భవనం మంజూరుకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రేఖానాయక్ విన్నపం మేరకు జన్నారం జూనియర్ కాలేజీలో లైబ్రరీ మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్సీ పురాణం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల ర్యాలీ



క్రీడాజ్యోతిని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్

మంచిర్యాలస్పోర్ట్స్: మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రముఖ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడాశాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ క్రీడా జ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ స్థానిక గాంధీ పార్కు నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు కొనసాగింది. కార్యక్రమంలో డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డితోపాటు క్రీడా సంఘాల నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా పుప్పాల సంతోష్



పుప్పాల సంతోష్

వేమనపల్లి(బెల్లంపల్లి): డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా కల్మలపేటకు చెందిన పుప్పాల సంతోష్ సంతోష్‌ను ఎన్నుకున్నారు. మంచిర్యాల పట్టణంలోని జెడ్పీ బాలుర హైస్కూల్‌లో మంగళవారం జిల్లా డీటీఎఫ్ కార్యవర్గ సమావేశంలో ఎన్నిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రఘుశంకర్‌రెడ్డి, సామ్యూల్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎండీ అహ్మద్ పాషా, అంతడుపుల లలిత, బొల్లంపల్లి కుమార్, ప్రధాన కార్యదర్శిగా మోతె జయకృష్ణ ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. డీటీఎఫ్ అధ్యక్షుడిగా ఎన్నికైన పుప్పాల సంతోష్‌కు మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

హలో సాక్షి..
చెన్నూర్ (ఆర్సీ) : 87908 11433, చెన్నూర్‌రూరల్: 96661 54367, మందమర్రి: 81063 85108, జైపూర్: 85209 45664, రామకృష్ణాపూర్: 99892 36655 భీమారం: 9441166869, కోటపల్లి: 9014415943, మందమర్రి రూరల్: 9949703181

సాక్షి మంచిర్యాల
మన చెన్నూర్
బుధవారం । ఆగస్టు । 30 । 2017



పాఠశాలకు వెళ్లేదెలా?



లంబడిపల్లిలో పాఠశాలకు వెళ్లే దారి దుస్థితి

చెన్నూర్‌రూరల్: మండలంలోని లంబడిపల్లి గ్రామానికి వెళ్లే రహదారి బురదమయంగా మారి అధ్వానంగా మారింది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పిల్లలు నడవలేక అందులో పడి పోతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

మా ఫోన్ నెంబర్ : 8790811433

రుణమో రామచంద్రా..!

- అందని బీసీ కార్పొరేషన్ రుణాలు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో అభ్యర్థులు

కోటపల్లి: స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం రాయితీపై అందించే రుణాలు అటకెక్కాయి. ఏదో ఒక ఉపాధితో జీవితంలో అభివృద్ధి సాధించాలని అనుకున్న నిరుద్యోగ యువత నిరాశగా ఉంది. నెలలు గడుస్తున్నా రుణాల కోసం ఎదురుచూపులు చూడాల్సి రావడంతో పథకం లక్ష్యాలు నీరుగారుతున్నాయి. స్వశక్తి ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రతి ఏటా అందజేస్తున్న కార్పొరేషన్ రాయితీ రుణాల కోసం బడుగు, బలహీన వర్గాలకు చెందిన యువకులు ఎదురుచూపులు చూస్తున్నారు. ప్రధానంగా మండలంలో బీసీ వర్గాలకు చెందిన యువతకు స్వయం ఉపాధికి తోడ్పాటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీసీ కార్పొరేషన్ ప్రతి ఏటా రుణాలు అందాల్సి ఉండగా, నిధుల సమస్యతో 2015–16 సంవత్సరానికి సంబంధించి రుణాలు అరకొరగా అందగా, 2016–17 ఆర్థిక సంవత్సరంలో ఒక్క రాయితీ రుణం కూడా అందలేదు. ఈ ఏడాది(2017–18)కి సంబంధించి ఎస్సీ, మైనారిటీ రుణాలు విడుదల చేసిన ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌కు రుణ ప్రణాళికను



బ్యాంకర్లతో మాట్లాడుతున్న ఎంపీడీవో

అందించలేదు. దీంతో తమకు రుణాలు ఎప్పుడు అందిస్తారంటూ యువకులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

పాత వాటికి మోక్షం ఎప్పుడో?

మండలంలో 21గ్రామ పంచాయతీలున్నాయి. మండలానికి గాను ఎస్‌బీహెచ్, ఆంధ్రాబ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తదితర బ్యాంకుల పరిధిలో ఏటా బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనారిటీ ప్రజలకు 80 శాతం రాయితీపై రుణాలను అందజేస్తున్నారు. కాగా 2015–16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం మండలానికి 18 యూనిట్లకుగాను 280మంది దరఖాస్తులు చేసుకున్నారు. కానీ అభ్యర్థులకు వ్యక్తిగతంగా బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించి రెండేళ్లు గడిచినా కూడా ఇప్పటి వరకు రుణాలు మంజూరు కాలేదు. ఎంపికైన వారు రుణాల కోసం ఎదురుచూస్తున్నారు. గడిచిన ఏడాది రాయితీ యూనిట్లు మంజూరవుతాయని వేల మంది యువకులు ఆశగా ఎదురుచూస్తూ ఏడాది గడిచిపోయింది. ఈ ఏడాది అయిదు నెలలు గడిచినా నిర్దేశించికపోవడంతో ఈ ఏడాదైనా అందుతాయా? లేదా? అన్న అనుమానాలు యువతలో నెలకొన్నాయి. రాయితీ రుణాలు లభించక, స్వయం ఉపాధి కరువై నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆదేశాలు రాలేదు..

బీసీ కార్పొరేషన్ రుణాల టార్గెట్లు గత ఏడాదిగా మంజూరు కాలేదు. ఈ ఏడాది కూడా ఇంకా రాలేదు.2015–16 సంవత్సరానికి సంబంధించి కొందరికి రుణాలు రానిమాట వాస్తవమే.రుణాల కోసం యువకులు తరుచూ అడుగుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు తెలిపాం.ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కావాల్సి ఉంది.

– అలీం, ఎంపీడీవో కోటపల్లి

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



మాట్లాడుతున్న డీఆర్డీవో పీడీ వెంకటి

చెన్నూర్‌రూరల్: ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పకుండా నిర్మించుకోవాలని డీఆర్‌డీవో పీడీ వెంకటి సూచించారు. మండలంలోని కత్తెరసాల, కాచన్‌పల్లి గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను మంగళవారం ఆయన పరిశీలించారు. కొత్తగా మరుగుదొడ్ల నిర్మాణానికి ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తెలిపారు. అక్టోబర్ 2 వరకు నిర్మాణాలన్నింటిని పూర్తి చేయాలని ఈజీఎస్ అధికారులకు సూచించారు.ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉండాలంటే పరిశుభ్రతను పాటించాలన్నారు. అనుకున్న సమయానికి మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు దూలం శకుంతల, నరిగె లింగయ్య, ఎంపీడీవో మల్లేశం, ఈజీఎస్ ఏపీవో గంగాభవాని, టీఏ రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, ఐకేపీ సీసీ రాజమల్లు, టీఆర్ఎస్ నాయకులు దూలం సంతోష్‌గౌడ్, జైలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఏకదంతా.. మమ్మేలుకోవా..



చెన్నూర్: పూజలు చేస్తున్న భక్తులు



చెన్నూర్: అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



భీమారం: పూజలు చేస్తున్న భక్తులు



చెన్నూర్‌రూరల్: పూజలు చేస్తున్న భక్తులు



భీమారం: వినాయకుడితో భక్తులు



కోటపల్లి: కుంకుమపూజలో ఉపాధ్యాయులు



వెండితెర



నక్షత్రం
శ్రీనివాసటాకీస్
11.00,2.00,6.00, 9.00



మాట్లాడుతున్న ఎంపీటీసీ సత్యనారాయణ

తెలుగుభాష దినోత్సవం

రామకృష్ణాపూర్: క్యాతనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అమరవాది గ్రామంలో 'తెలుగు భాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీటీసీ వనం సత్యనారాయణ, మోతె రాజలింగు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజ, సంతోష్, రఘు, సాగర్ పాల్గొన్నారు.

వంతెనను పునరుద్ధరించాలి



అందుగులపేటలో కూలిన వంతెన

మందమర్రిరూరల్: మండలంలోని అందుగులపేట గ్రామ పరిధిలో పెద్దవాగుపై రెన్యూ సోలార్ పవర్ ప్లాంట్ యాజమాన్యం నిర్మించిన వంతెన సంవత్సర కాలం తిరగక ముందే కూలిపోయింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వంతెన మూడు రోజుల ముందు నుంచే కురుస్తున్న వర్షానికి పగుళ్లు తేలింది. పవర్ ప్లాంట్ యాజమాన్యం గ్రామాభివృద్ధి పేరిట రైతులకు అసౌకర్యం కలగడంతో పాటు ప్లాంట్‌కు కూడా అవసరం ఉంటుందని రూ.50 లక్షలు వెచ్చించి వంతెనను గత సంవత్సరం నిర్మించింది. అభివృద్ధి పేరిట నిర్మించిన వంతెన విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం, వాగులో ఇసుకను అక్రమంగా తరలించడం వల్ల కూలిపోయిందని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ లింగాల మల్లయ్యను వివరణ కోరగా నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతోనే వంతెన కూలిపోయిందన్నారు. అది కూలి పోవడంతో రైతులకు, కార్మికులకు, పశువులకు ఇబ్బందిగా మారిందని పవర్ ప్లాంట్ యాజమాన్యం నాణ్యతా ప్రమాణాలతో వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు.

వారసత్వాన్ని సాధిస్తాం



మాట్లాడుతున్న ఉపాధ్యక్షుడు సంపత్

మందమర్రి: వారసత్వాన్ని అమలు చేసి కార్మికుల రుణం తీర్చుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని కార్మికులు కేసీఆర్‌పై భరోసాతో ఉండాలని వారసత్వం సాధించి తీరుతామని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ అన్నారు. మంగళవారం స్థానిక కేకే–1 గనిపై కార్మికులతో మాట్లాడారు. వారసత్వాన్ని పోగొట్టి కార్మికుల హక్కులను కాలరాసింది జాతీయ కార్మిక సంఘాలేనని మండిపడ్డారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె రవీందర్, లక్ష్మన్, బాపురావు, కోండల్‌రావు, మాదవ్‌రెడ్డి తదితరులున్నారు.

కాలం తీరి.. శిథిలావస్థకు చేరి



శిథిలావస్థకు చేరిన ట్యాంకు

భీమారం: ప్రమాదకరంగా ఉన్న బోరుబావుల నుంచి ప్రాణాలకు ముప్పుండటంతో వాటిపై చర్యలు తీసుకొంటున్న ప్రభుత్వం రహదారి పక్కనే ఇళ్ల సముదాయాల మధ్య కూలడానికి సిద్ధంగా ఉన్న వాటర్‌ట్యాంక్ గురించి పట్టించుకోవడం లేదు. దాదాపు 50 ఏళ్ల క్రితం గ్రామ ప్రజల మంచినీటి అవసరాలు తీర్చేందుకు 10వేల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంక్‌ను నిర్మించారు. అయితే రోజులు గుడుస్తున్న కొద్ది మరో రెండు ట్యాంకులను నిర్మించారు. మూడింటి ద్వారా మంచినీటిని అందిస్తున్నారు. పదేళ్ల క్రితం పురాతన ట్యాంక్ శిథిలావ్యస్థకు చేరుకోవడంతో దాన్ని ఉపయోగించకుండా రెండింటి నుంచే నీటిని సరఫరా చేస్తున్నారు. కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న దాన్ని గురించి మాత్రం ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు.ఒక వైపు భీమారం నుంచి ఆవడం వెళ్లే ప్రధాన రహదారితో పాటు పక్కనే నివాస గృహాలు ఉన్నాయి. ఏదైనా జరిగితే ప్రా ణ నష్టం అధికంగా ఉంటుందని తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

ఉత్తమ క్రీడాకారులుగా ఖ్యాతి గడించాలి



క్రీడాకారులను సన్మానిస్తున్న సీఐ

కోటపల్లి: జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా రాణించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని సీఐ రమేశ్‌బాబు అన్నారు. కోటపల్లి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి క్రీడాజ్యోతిని వెలిగించారు. మండలకేంద్రంలోని పలు వీధుల గుండా పరుగు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు పీడీ రాంమోహన్ రావు పడే శ్రమను గుర్తించి ఆయనను సీఐ అభినందించారు. అనంతరం రాష్ట్ర, జాతీ యస్థాయిలో రాణించిన క్రీడాకారులను సన్మానించారు. డాక్టర్ దాసారపు శ్రీనివాస్, ఎంపీడీవో అలీం, ఎంఈవో జగన్, ఎంపీటీసీ రాగంస్వామి, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, పీడీ సుష్మ, సీఆర్పీ సంపత్ పాల్గొన్నారు.

ఆర్‌కేపీలో విద్యుదాఘాతం

రామకృష్ణాపూర్: రామకృష్ణాపూర్ పట్టణంలోని బీజోన్ సెంటర్‌లో సోమవారం రాత్రి విద్యుదాఘాతం జరిగింది. ఈ ప్రమాదం నుంచి వరలక్ష్మి అనే మహిళ ప్రాణాపాయస్థితి నుంచి బయటపడింది. వివరాల్లోకి వెళ్తే పట్టణానికి చెందిన వరలక్ష్మి సోమవారం రాత్రి ఆమె నిర్వహించే సౌమ్య కిరాణ దుకాణాన్ని మూసి వేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురైంది. షాప్‌కు ఆనుకునే ఉన్న విద్యుత్ స్తంభం చేతికి తగలడంతో ప్రమాదానికి గురైంది. కాగా వెంటనే స్థానికులు గుర్తించి కర్రల సహాయంతో కొట్టడంతో ప్రాణా పాయం తప్పింది. దుకాణాల మధ్య ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

Zone Guide

1నుంచి రైతు సమన్వయ సంఘాల ఏర్పాటు సభలు

భీమారం: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేదీనుంచి భీమారం మండలంలోని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి అంజిత్‌కుమార్ తెలిపారు. ఎకరాకు రూ.4 వేల నగదు ప్రోత్సాహం పంపిణీ చేసేందుకు గ్రామ స్థాయిలో సంఘాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 1న దాంపూర్, రెడ్డిపల్లి, వెల్లపల్లి, మద్దికల్,కొత్తపల్లి 4న బూర్గుపల్లి, పోతన్‌పల్లి, 5న భీమారం, ఆర్కెపల్లి, పోలంపల్లి, అంకూసాపూర్, ఆరెపల్లి గ్రామ సభలకు రైతులు హాజరు కావాలని కోరారు.

నేటి నుంచి వారసత్వ ఉద్యోగాల కోసం నిరవధిక దీక్ష

మందమర్రి: సింగరేణిలో గుర్తింపు సంఘం టీబీజీకేఎస్, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వారసత్వ ఉద్యోగాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నుంచి పట్టణంలోని సింగరేణి పాఠశాల ముందు గల అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు సింగరేణి డిపెండెంట్ యువసేన అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దీక్షలకు అన్ని రాజకీయ కార్మిక సంఘాలు, వీఆర్ఎస్ డిపెండెంట్ల జేఏసీ, కోల్‌బెల్ట్ జేఏసీ మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

చెన్నూర్‌రూరల్: మండలంలోని కొమ్మెర గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభను ఏర్పాటు చేశారు. ఇందులో రుణాలు పొందేందుకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశారు. గ్రామసభలో స్థానిక సర్పంచ్ ముల్కల్ల మాధవి, ఎంపీడీవో మల్లేశం, బ్యాంకు అధికారులు, కార్యదర్శి మల్లేశ్ పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మండలంలోని ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ గ్రామసభలు ఏర్పాటు చేసి ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తున్నారు. మంగళవారం అందుగులపేట, తిమ్మాపూర్, క్యాతనపల్లి గ్రామ పంచాయతీల్లో నిర్వహించారు.


రామకృష్ణాపూర్: ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక కోసం క్యాతనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ జాడి శ్రీనివాస్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ రాజ్‌కుమార్ బారిక్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఫిట్ కార్యదర్శిగా రాజేందర్

మందమర్రి: మందమర్రి ఏరియాలోని ఆర్‌కేపీ కోల్ వాషరీ ప్లాంట్‌లో సీఐటీయూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ ఏరియా కార్యదర్శి రామగిరి రామస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిట్ కార్యదర్శిగా ఆల్లీ రాజేందర్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎన్నిక కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి అయిందాల శ్రీనివాస్ కోల్ వాషరీ కార్మికులు పాల్గొన్నారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు.



మారని పేరు



బెల్లంపల్లి: వ్యవసాయ శాఖ బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏడీఏ శ్రీనాథ్‌రెడ్డి నెల రోజుల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. అతడి స్థానంలో మరో అధికారి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం బోర్డుపై అధికారి పేరు మాత్రం ఇప్పటికీ ఏడీఏ శ్రీనాథ్‌రెడ్డిదే ఉంది. దీంతో కార్యాలయానికి వచ్చే రైతులు ఆ పేరు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఆ స్థానంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారి పేరు రాయించాలని రైతు లింగయ్య కోరారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9701909596

రాష్ట్ర సమగ్రాభివృద్ధే సీఎం ధ్యేయం

- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి
- జూనియర్ కళాశాల నూతన భవనం ప్రారంభం
- తాండూర్‌లో కళాశాలకు హామీ

కాసిపేట: పోరాటాల ద్వారా సాధించుకున్న రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. కస్తూరిబాలో విద్యార్థులకు ట్రంకుపెట్టెలు పంపిణీ చేశారు. విద్యార్థుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహించిన సమావేశంలో కడియం మాట్లాడుతూ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సూచన మేరకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి తాండూర్ మండలంలో జూనియర్ కళాశాల, బెల్లంపల్లిలో పీజీ కళాశాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తుందని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు.



భవనం ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం కడియం

కస్తూరిబా పాఠశాలకు రోడ్డు..

కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పాఠశాల వరకు రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పాఠశాల ఆవరణలో వర్షకాలం బురద అవుతుందని విద్యార్థులు తెలిపారు. దీంతో రోడ్డు మంజూరు చేయాల్సిందిగా కలెక్టర్‌కు సూచించారు. పాఠశాలలో మొత్తం సీసీ వేయాలని తెలిపారు. రెండు అంతస్తుల నూతన భవనం మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు.

వినతుల వెల్లువ..

మండలంలో ఉపముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా వినతుల వెల్లువల వచ్చాయి. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జర్నలిస్టుల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. డబుల్‌బెడ్‌రూం మంజూరుతో పాటు, జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం రాయితీ కల్పించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమేష్ కోరారు. కార్యక్రమాల్లో రాష్ట్ర దేవాదాయ, గృహనిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ నల్లాల ఓదేలు, ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, కలెక్టర్ ఆర్వీ కర్ణన్, ఎంపీపీ ముదం శంకరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు రౌతు సత్తయ్య, పీఏసీఎస్ చైర్మన్ వంశీధర్‌రావు, గ్రంథాలయశాఖ జిల్లా చైర్మన్ ప్రవీణ్, వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగరావు, అధికారులు, మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న కడియం

న్యూస్ బాక్స్

అర్హులకే సబ్సిడీ రుణాలివ్వాలి

బెల్లంపల్లి: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలు అర్హులకే అందించాలని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌ఆర్.బోస్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బ్యాంకు మేనేజర్లకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనర్హులకు రుణాలు ఇచ్చి నిరుపేద యువకులకు అన్యాయం చేయవద్దన్నారు. ఎలాంటి పైరవీలకు చోటులేకుండా రుణాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజు, మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చీరల నిల్వకు గోదాంల ఎంపిక

కాసిపేట: దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించనున్న చీరల నిల్వ కోసం మంగళవారం పంచాయతీలవారీగా గోదాంల ఎంపిక చేశారు. సోమగూడెంలోని పెద్దనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం, కాసిపేట, ముత్యంపల్లి పంచాయతీలకు కస్తూరిబా పాఠశాల, ముత్యంపలి, కోమటిచేనుకు సంబంధించి ప్రాథమికోన్నత పాఠశాల, పల్లంగూడ ప్రాథమిక పాఠశాల, కోనూరుకు పంచాయతీ కార్యాలయం, ధర్మరావుపేటకు జెడ్పీహెచ్‌ఎస్, మల్కేపల్లి ఆశ్రమ పాఠశాల, సోనాపూర్ ప్రాథమిక పాఠశాల, దేవాపూర్ పంచాయతీ కార్యాలయాలు ఎంపికచేసినట్లు అధికారులు వెల్లడించారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాలి

బెల్లంపల్లి: ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు జి.వెంకటయ్య కోరారు. పట్టణంలోని క్లబ్ స్కూల్‌లో మంగళవారం బీపీ మండల్ జయంతిని నిర్వహించారు. మండల్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వెంకటయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల ప్రధాత బీపీ మండల్ అని పేర్కొన్నారు. దామాషా ప్రకారం బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు శ్రీనివాస్‌గౌడ్, నర్సింగరావు, శంకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



బెల్లంపల్లి: క్రీడాకారుడు గోపాల్‌కు సన్మానం



భీమిని: మాట్లాడుతున్న ఎంఈవో మహేశ్వర్‌రెడ్డి

బెల్లంపల్లి: సింగరేణి లయన్స్‌క్లబ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు మాదాసి గోపాల్‌ను సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాస్, వి.చక్రపాణి, నల్మాస్ సంతోష్, రాజన్న, అష్టమాలజిస్ట్ రవి, హెచ్‌ఎం ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

భీమిని: కన్నెపల్లిలోని ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా విద్యార్థులకు వాలీబాల్ కిట్లు అందించారు. అంతకుముందు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి క్రీడాజ్యోతి వెలిగించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు డి.కె.రాజలింగం, రీజినల్ చైర్‌పర్సన్ కె.సత్యనారాయణ, ట్రైనర్ ప్రభాకర్, మల్లికార్జున్‌రావు, కేశవరావు, రామయ్య, తహసీల్దార్ విజయానంద్, హెచ్‌ఎం సంజీవ్, పీఈటీ చాంద్ పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

బెల్లంపల్లి: మున్సిపాలిటీ రెండో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి చైర్‌పర్సన్ పసుల సునీతారాణి మంగళవారం భూమిపూజ చేశారు. కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ. 2 లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. వీధులలో మట్టి రోడ్లు లేకుండా సీసీ రోడ్లకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆరెపల్లి సుధారాణి, ఎలిగేటి శ్రీనివాస్, ఎస్‌కె.యూసుఫ్, రాములు, వాసు తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ సునీతారాణి

లోకల్ వాయిస్

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



తాండూర్: తాండూర్ ఐబీ నుంచి బొగ్గు గనుల వైపు వెళ్లే సింగరేణి రోడ్డు చెడిపోయింది. దీంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రంలో వేసిన సీసీ రోడ్డు గుంతలమయమై వర్షపు నీరు నిల్వ ఉంటోంది. వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలి.

– బోనగిరి రాజేశ్వర్, తాండూర్ ఐబీ

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



తాండూర్: తాండూర్ మండల కేంద్రంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో బొగ్గు లారీలు మితిమీరిన వేగంతో రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. లారీలు, ఇతర వాహనాల వేగాన్ని నియంత్రించేలా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.

– జాడి పోశం, తాండూర్



వెండితెర



అర్జున్‌రెడ్డి
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
బాలాజీ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15

నేనే రాజు నేనే మంత్రి
వెంకటరమణ 70ఎంఎం
(కాగజ్‌నగర్)11.00,2.00,
6.00, 9.00

బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు



కాసిపేట: సోమగూడెంలో పూజలు చేస్తున్న బెల్లంపల్లి జెడ్పీటీసీ

కాసిపేట: మండలంలోని కాసిపేట, దేవాపూర్, ముత్యంపల్లి, సోమగూడెం వినాయక మండపాళ్ల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వహకులు అన్నదానాలు చేపడుతున్నారు. సోమగూడెంలోని వినాయకమండలి వద్ద బెల్లంపల్లి జెడ్పీటీసీ సభ్యుడు కారుకూరి రాంచందర్ పూజలు చేశారు.



తాండూర్: కన్యకాపరమేశ్వరి ఆలయంలో 108 రకాల నైవేద్యాలు

తాండూర్: మండలవ్యాప్తంగా బొజ్జ గణపయ్యకు భక్తులు అత్యంత భక్తి,శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో మంగళవారం అన్నపూజ నిర్వహించారు. అనంతరం వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడికి 108 రకాల నైవేద్యాలు సమర్పించారు.

Zone Guide

ఓపెన్‌స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

కాసిపేట: మండలంలోని ముత్యంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ ఓపెన్‌స్కూల్ కేంద్రంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కోఆర్డినేటర్ రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా సెప్టెంబర్ 14 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. 14 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు 9441125082 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నేటి గ్రామసభలు వాయిదా

కాసిపేట: ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి నేడు నిర్వహించనున్న లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలు సెప్టెంబర్ 1కి వాయిదా వేసినట్లు ఎంపీడీవో అబ్దుల్ హై మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముత్యంపల్లి టీజీబీ పరిధిలోని పెద్దనపల్లి, కాసిపేట, కోమటిచేను, ముత్యంపల్లి, పల్లంగూడ, కోనూరు పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయగా అనివార్య కారణాల వల్ల వాయిదా పడ్డట్లు వెల్లడించారు. 31న నిర్వహించే గ్రామసభలు యథాతథంగా జరుగుతయన్నారు.

నేడు ఓడీఎఫ్‌పై సమావేశం

భీమిని: బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవనంలో నేడు ఓడీఎఫ్‌పై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, బెల్లంపల్లి ఎమ్మెల్యే హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. భీమిని, కన్నెపల్లి మండలాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీలు, జెడ్పీటీసీ సభ్యులు, ఐకేపీ, ఈజీఎస్ సిబ్బంది, గ్రామ, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు.

శానిటరీ ఇన్స్‌పెక్టర్‌పై చర్యలు తీసుకోవాల్సిందే



మాట్లాడుతున్న మున్సిపల్ సభ్యులు

బెల్లంపల్లి: మహిళా కౌన్సిలర్‌తో అమర్యాదగా మాట్లాడి అవమానించిన శానిటరీ ఇన్స్‌పెక్టర్ కిష్టయ్యపై చర్యలు తీసుకోవాల్సిందేనని పలువురు మున్సిపల్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఘటన జరిగి రెండు నెలలు గడుస్తున్నా చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. సమావేశంలో బాధితురాలు లక్ష్మి ఎమ్మెల్యే చిన్నయ్య ముందు గోడు వెల్లబోసుకున్నా స్పందించలేదన్నారు. ఇన్స్‌పెక్టర్‌ను సరేండర్ చేయాలని 27 మంది సభ్యులు డిమాండ్ చేసినా మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇంత జరిగినా సదరు అధికారి వ్యవహారంలో కనీస మార్పుకూడా లేదన్నారు. సమావేశంలో మున్సిపల్ సభ్యులు ఎస్‌కె.యూసుఫ్, కటకం సతీష్, ఎ.సంధ్యారాణి, కె.కవిత, తాళ్లపల్లి లక్ష్మి, టి.స్రవంతి, రెవెళ్లి అరుణశ్రీ, కో– ఆప్షన్ సభ్యుడు ఏలూరి వెంకటేష్ పాల్గొన్నారు.

గణపతి నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు

- పారిశుద్ధ్య నిర్వాహణపై ప్రత్యేక శ్రద్ధ
- మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతారాణి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్, కమిషనర్

బెల్లంపల్లి: పట్టణంలో వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ పి.సునీతారాణి తెలిపారు. మంగళవారం నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే చిన్నయ్య హాజరయ్యారు. అనంతరం తన ఛాంబర్‌లో చైర్‌పర్సన్ మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డితో కలిసి విలేకరులతో మట్లాడారు. ఎజెండాలో 12 అంశాలు పొందుపర్చి ఆమోదించినట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో పారిశుధ్య నిర్వాహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. భారీ క్రేన్‌లు ఏర్పాటు చేసి వినాయకుడి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూస్తామన్నారు. ప్రతి బస్తీలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు.

సరేండర్ అవసరం లేదు...

సమావేశంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ అంశం సైతం చర్చకు వచ్చినట్లు తెలిపారు. అతడిని సరేండర్ చేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ అధికారులతో మర్యాదగా మసలుకుని పనులు చేయించుకోవాలని తెలిపారు. ఈ విషయం చాలా సల్పమైందన్నారు. ఇరువర్గాలతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చిన్నయ్య సభ్యులకు చెప్పినట్లు వెల్లడించారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎలిగేట శ్రీనివాస్, బి.రాజేశ్వర్, తాండ్ర స్రవంతి, రాములు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్



తాండూర్: టీకా వేస్తున్న సిబ్బంది

తాండూర్: మండలంలో పలు పాఠశాలల్లో మంగళవారం ఎంఆర్ వ్యాక్సినేషన్ నిర్వహిం చారు. హెల్త్ సూపర్‌వైజర్ జయమేరి, హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ్ పాల్గొని విద్యార్థులకు టీకాలు వేయించారు. 15 ఏళ్లలోపు ప్రతి ఒక్కరికీ ఎంఆర్ టీకా తప్పక వేయించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు లీలారాణి, విజయలక్ష్మి, ఏఎన్‌ఎం నమిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాసిపేట: మండలంలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు అందజేసినట్లు మండల వైద్యాధికారి రవికుమార్, వైద్యురాలు నేహ తెలిపారు. మండలవ్యాప్తంగా ఇప్పటి వరకూ 60 శాతం వ్యాక్సినేషన్ పూర్తయిందని పేర్కొన్నారు. కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

కడియంకు నిరసనల స్వాగతం



మహిళలను అడ్డుకుంటున్న పోలీసులు

కాసిపేట: మండల కేంద్రంలో జూనియర్ కళాశాల నూతన భవన ప్రారంభానికి వచ్చిన ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి నిరసనలు స్వాగతం పలికాయి. డీఎస్సీ ఎప్పుడు ప్రకటిస్తారని ప్లకార్డులతో నిరుద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. గమనించిన పోలీసులు వీరిని వెంటనే అక్కడి నుంచి పక్కకు తీసుకెళ్లారు. నెన్నెల ఎస్సై మహిళలను చితకబాదిన విషయమై స్పందించాలని ఆ మండల మహిళలు కోరారు. సమావేశం వద్దకు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. సమావేశ అనంతరం వాహనాలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసుల తీరుపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని 58 పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయని జెడ్పీటీసీ సభ్యుడు రౌతు సత్తయ్య విన్నవించగా కడియం సానుకూలంగా స్పందిం చినట్లు తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు.

మండపాల వద్ద మొక్కలు పంపిణీ

తాండూర్: హరితహారం కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ అధికారులు వినూత్నంగా మొక్కల పంపిణీ చేపడుతున్నారు. మంగళవారం అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి గీతారాణి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గణేష్ మండపాల వద్దకు వెళ్లి భక్తులకు మొక్కలు పంపిణీ చేశారు. వాటి సంరక్షించాల్సిన బాధ్యత సూచించారు. మొక్కలు నాటడం, చెట్ల వల్ల కలిగే లాభాలు వివరించారు. కార్యక్రమంలో బీట్ అధికారి రజనీ, మహిళలు ఉన్నారు.

ఇంటర్వ్యూ

ఆశాజనకంగా పంటల సాగు

అంశం : పంటల్లో సస్యరక్షణ చర్యలు

రజిత, వ్యవసాయాధికారిణి, బెల్లంపల్లి



బెల్లంపల్లి: మండలంలో పంటల సాగు ఆశాజనకంగా ఉందని మండల వ్యవసాయాధికారిణి రజిత పేర్కొన్నారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల వల్ల పత్తి పంటకు సోకే తెగుళ్లు, సస్యరక్షణ చర్యలు, ఆలస్యంగా వేస్తున్న వరి నాట్లలో యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై 'సాక్షి' ఆమెను పలకరించింది.

సాక్షి: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పత్తికి కలిగే ఇబ్బందులు.?

ఏవో: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పత్తి ఆకులు వడలిపోతాయి. వీటిని సంరక్షించుకోవడానికి, పంటకు పోషకాలు అందించడానికి మొక్కలపై తక్షణమే కోబాల్ట్ ఫ్లోరైడ్ మిల్లీ లీటర్ల చొప్పున పిచికారీ చేయించాలి. ఆ మందు లభించకపోతే 19–19–19 ఎకరాకు 2కిలోల చొప్పున నీళ్లలో కలిపి పిచికారి చేయాలి.

సాక్షి: పత్తి సాగుతీరు ఎలా ఉంది.?

ఏవో: మండలంలో 3,223 ఎకరాల్లో పత్తి పంట సాగవుతోంది. ఈసారి కూడా పత్తి పంటకే రైతులు మొగ్గుచూపారు. ప్రస్తుతం ఏపుగా పెరిగి పూత దశలో ఉంది.

సాక్షి: వరి ఆశించిన స్థాయిలో ఉందా.?

ఏవో: వర్షాలు నిన్నా మొన్నటి వరకు కురవకపోవడంతో వరినాట్లు ఆశాజనకంగా లేవు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో నాట్లు జోరందుకుంటాయి. మండల వ్యాప్తంగా 2వేల ఎకరాల్లో ఇప్పటి వరకు 50శాతం నాట్లు పడ్డాయి.

బుధవారం ఆగస్టు | 30 | 2017 సాక్షి

‘శతాధిక’ గణపతి

- 100 ఏళ్లకుపైగా కుభీర్‌లో వేడుకలు
- భైంసా ఉత్సవాలకు 98 ఏళ్లు..


భైంసాలో ఉత్సవాలు ప్రారంభించిన నారాయణ్‌వాగ్(ఫైల్)

భైంసా(ముథోల్): దేశంలో ఆంగ్లేయుల పాలన కొనసాగుతున్నకాలమది. అప్పట్లో స్వాతంత్రం కోసం ఎంతో మంది జాతీయ నాయకులు పోరాటాలు చేస్తున్నారు. బాలగంగాధర్ తిలక్ స్వాతంత్ర సాధన బాటలో అందరినీ సమైక్యం చేసేందుకు ఓ ఆలోచనతో ముందుకు కదిలాడు. ఆ రోజుల్లో ఆంగ్లేయులు సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఎక్కడా అనుమతి ఇచ్చేవారు కాదు. నలుగురు ఒక చోట కలుసుకునే అవకాశం లేకపోయేది. పది మంది ఒక చోట కలువాలంటే ఏదో ఒక ఉపాయాన్ని ఆలోచించాలని బాలగంగాధర్‌తిలక్ అనుకున్నారు. ఆ రోజుల్లో ఇళ్లలోనే గణపతి పూజలు జరిగేవి. అలాకాకుండా ప్రతియేటా గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠిస్తే అంతా కలిసి ఒకే చోట ఉత్సవాలు జరుపుకుంటారని ఆ దిశగా అడుగులువేశారు. దేశ భక్తి, దైవ భక్తి ఉన్న బాలగంగాధర్ తిలక్ ఇదే అవకాశాన్ని ఆసరాగా తీసుకుని దేశంలో గణేశ్ ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాలు నిర్వహిస్తూ ప్రజల్లో స్వాతంత్రానికి సంబంధించిన విషయాలను ఆనాటి నాయకులు చేరవేసేవారు. ఆ విధంగా గణేశ్ ఉత్సవాలు మన దేశంలో ప్రారంభమయ్యాయని చరిత్ర చెబుతోంది.

ప్రారంభం ఇలా..

1893లో బాలగంగాధర్ తిలక్ మహారాష్ట్రలోని పుణేలో శ్రీ కస్బ గణపతిని ప్రతిష్ఠించి ఉత్సవాలను ప్రారంభించాడు. అప్పటి నుంచి 125 ఏళ్లుగా ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

98 ఏళ్లుగా ఉత్సవాలు..

భైంసాలో 1919లో సార్వజనిక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో గోపాలకృష్ణ మందిరంలో మొదటిసారిగా నారాయణ వాగ్ సమక్షంలో ఉత్సవాలను ప్రారంభించారు. ఇప్పటికీ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. 98 ఏళ్లుగా గోపాలకృష్ణ మందిరంలో గణేశ్ ఉత్సవాలు ఇంకా కొనసాగుతున్నాయి. నిమజ్జనం రోజున ఇక్కడే పూజలు చేసి శోభాయాత్ర ప్రారంభిస్తారు. 1921లో హతిగణేశ్ మండలి ఉత్సవాలను ప్రారంభించింది. భైంసా పట్టణంలో 100కు పైగా మండళ్లు గణేశ్ ఉత్సవాలను జరుపుకుంటున్నారు. అప్పట్లో అంతా కలిసి భజనలు చేస్తూ ఒకేచోట ఉత్సవాలు చేసుకునేవారు. నేడు గణేశ్ మండళ్ల సంఖ్య 100కు పైగానే చేరింది.

40 ఏళ్లపాటు నిర్వహణ..



బాలగంగాధర్‌తిలక్ భైంసాకు వచ్చి అప్పట్లో సమావేశం ఏర్పాటు చేశారని మా పెద్దలు చెప్పారు. కుభీర్‌లో 1905లో యశ్వంత్‌రావు దేశ్‌ముఖ్ గణేశ్ ఉత్సవాలను విఠలేశ్వర ఆలయంలో ప్రారంభించారు. 1950 నుంచి 40 ఏళ్లపాటు గణేశ్ ఉత్సవ నిర్వాహణ నేనే చూశాను. వయస్సు పైబడడంతో ఇప్పుడు కమిటీవారు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆకాలంలో గణేశ్ ఉత్సవాల వద్దే ఊరంతా ఉండేవారు. అక్కడే నిద్రించేవారు. అంతా కలిసి ఉత్సవాలను జరుపుకునేవారు.

– వైద్యనాథ్, కుభీర్

కుభీర్‌కు వచ్చి...

ఆ సమయంలో ముథోల్ ప్రాంతం నైజాం పరిపాలనలో ఉండేది. ముథోల్ ప్రాంతమంతా నాందేడ్ జిల్లా పరిధిలోకి వచ్చేది. మహారాష్ట్రలోని పుణేలో 1893లో ప్రారంభించిన బాలగంగాధర్ తిలక్ తన పర్యటనలో భాగంగా ప్రస్తుత నిర్మల్ జిల్లాలోని ముథోల్ నియోజకవర్గ పరిధిలో గల కుభీర్‌కు చేరుకున్నారు. అప్పుడు కుభీర్‌ను పాలించే యశ్వంత్‌రావుదేశ్‌ముఖ్‌కు బాలగంగాధర్‌తిలక్ దగ్గరి బంధువు. 1905 లోనే భైంసాకు వచ్చిన బాలగంగాధర్‌తిలక్ పట్టణానికి చెందిన నారాయణ్‌వాగ్‌తో సమావేశమయ్యారు. 1905లోనే కుభీర్‌లో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కుభీర్‌ను పాలించే యశ్వంత్‌రావుదేశ్‌ముఖ్ గణేశ్ ఉత్సవాలను నిర్వహించేవారు. 1950 నుంచి 40 ఏళ్లపాటు కుభీర్‌కు చెందిన వైద్యనాథ్ ఉత్సవాల నిర్వాహణను చూసుకున్నారు. నేడు గ్రామస్తులు ఈ ఉత్సవాలను కొనసాగిస్తున్నారు. 112 ఏళ్లుగా కుభీర్‌లో ఉత్సవాలు కొనసాగుతున్నాయి.


భోసి గణనాథుడికి భక్తుల తాకిడి

తానూరు(ముథోల్): తానూరు మండలం భోసి గ్రామంలోని కర్ర వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కొనసాగుతోంది. సోమవారం రాత్రి ముథోల్ రవీంద్ర పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



- ఆరు నెలల్లో 225 మిస్సింగ్ కేసులు
- నమోదుకే పరిమితం
- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు
- అక్రమ రవాణాకు గురవుతున్న చిన్నారులు
- వ్యభిచార కూపంలోకి యువతులు
- నేడు వరల్డ్ మిస్సింగ్ డే



‘అమ్మా.. కాలేజీకి వెళ్లొస్తా’.. అని బయల్దేరిందో యువతి.. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబీకుల్లో ఆందోళన మొదలయ్యింది. ‘నానీ పాలప్యాకెట్ తీసుకురా’.. బుజ్జిగాడిని కిరాణా షాపునకు పంపిందో తల్లి.. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబీకుల్లో ఆందోళన. ఇలా ఏటా వందల మంది చిన్నారులు, యువతులు ఇళ్లను వీడుతున్నారు. కొందరు చిన్న చిన్న కారణాలతో ఇళ్లను వదిలివెళ్తున్నారు. మాయమై కుటుంబసభ్యులకు మానని గాయమవుతున్నారు. తిరిగొస్తారనే చిరు ఆశ రూపంలో జీవితాంతం నిలిచిపోతున్నారు. నేడు వరల్డ్ మిస్సింగ్ డే సందర్భంగా ‘సాక్షి’ ప్రత్యేక కథనం.

మంచిర్యాలక్రైం:

మంచిర్యాల పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన ఓ బాలికను సమీప బంధువులు మాయ మాటలు చెప్పి హైదరాబాద్‌కు చెందిన ఓ బడా వ్యాపారి ఇంటి వద్ద పనిలో పెట్టించారు. కొంత కాలానికి ఆ వ్యాపారి బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడు. తమ స్నేహితులకు సైతం అవకాశం ఇవ్వాలని ఒత్తిడి తేవడంతో బాలిక వారి నుంచి తప్పించుకుని కుటుంబసభ్యుల వద్దకు చేరుకుంది. ఎవరికి చెప్పుకున్నా చేసేదేమీ లేక మౌనంగా ఉండిపోయింది.

> మంచిర్యాల జిల్లా కోల్ బెల్ట్ ప్రాంతానికి చెందిన ఓ యువతికి సినిమా, సీరియల్స్‌లో ఛాన్స్ ఇప్పిస్తానని జిల్లాకు చెందిన ఓ మహిళ హైదరాబాద్ తీసుకెళ్లి పడుపు వృత్తిలోకి దింపినట్లు సమాచారం.



వీడని మిస్టరీ..

జిల్లాలో మిస్సింగ్ కేసులు మిస్టరీగానే మిగిలిపోతున్నాయి. పోలీస్ యంత్రాంగం మిస్సింగ్ కేసుల వివరాలు నమోదుకే పరిమితమయ్యారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దర్యాప్తు ముందుకు సాగక తప్పిపోయిన వారి ఆచూకీ లభించడం లేదు. దీంతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోతున్నారు.

ప్రేమ పేరుతో మోసం..

యువతులను ఎక్కువగా ప్రేమ పేరుతో మోసం చేసిన సందర్భాలున్నాయి. ఇప్పటివరకు నమోదైన మిస్సింగ్ కేసుల్లో ఎక్కువగా ప్రేమ పేరుతో ఉన్నవే అధికం. బాల్యంలో ఉన్నవారు ఇంట్లోంచి వెళ్లిపోతున్నారు. కుటుంబీకులు కేసు పెడుతున్నారు. అనంతరం 18 సంవత్సరాలు నిండిన తర్వాత ప్రేమికులిద్దరూ కలిసి పోలీస్‌స్టేషన్‌కు వస్తున్నారు. అప్పుడు వారు మేజర్ అయినందున పోలీస్ అధికారులు వాగ్మూలం తీసుకొని కేసును కొట్టేస్తున్నారు. ఇలాంటి సందర్భాలు కొన్ని ఉంటే, ప్రేమ పేరుతో యువతులను ఎత్తుకెళ్లి కొంత కాలం తర్వాత హైదరాబాద్, ఢిల్లీ, ముంబాయి వంటి పెద్ద పెద్ద నాగరాల్లో గుట్టు చప్పుడు కాకుండా అమ్మేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రేమ పేరుతో యువతుల్ని తీసుకెళ్లి వ్యభిచారం నడుపుతున్న ముఠాకు అమ్ముతున్నట్లు సమాచారం.

పిల్లల అక్రమ రవాణా..

మిస్సింగ్ కేసుల నమోదును బట్టి చిన్న పిల్లల అక్రమ రవాణా పెద్ద ఎత్తున జరుగుతోందనే ఆరోపణలున్నాయి. ఇప్పటివరకు జరిగిన ఆదృశ్యమైన కేసులో 5నుంచి 18 సంవత్సరాల వయసు కలిగిన వారు అక్రమనకు గురవుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడిజిల్లాలో ఈ నాలుగేళ్లలో సుమారు 80 మంది చిన్నారుల ఆచూకీ లభించలేదు.

పెరుగుతున్న కేసులు..


చిన్నాపెద్దా తేడా లేకుండా నిత్యం మిస్సింగ్ కేసుల సంఖ్య పెరుగుతూనే ఉంది. అధికంగా చిన్న పిల్లలు మొదలుకొని యుక్త వయసుకు చెందిన యువకులు తప్పిపోవడం గమనార్హం. వీరంతా ఏమవుతున్నారో ఎక్కడికి వెళ్తున్నారో అంతు చిక్కడం లేదు. కొంతమంది చిన్నపిల్లలను ఎత్తుకెళ్లి ఇతర రాష్ట్రాల్లో అమ్ముకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. యువతులను ప్రేమపేరుతో మోసంచేసి పడుపు వృత్తుల్లో దింపుతున్నట్లు సమాచారం.

- రామగుడం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో 2017 జనవరి నుంచి జున్ నెల వరకు 225 కేసులు నమోదయ్యాయి. ఇందులో సుమారు 105 మంది ఆచూకీ గుర్తించారు. ఇంక 120మంది ఆచుకీ లభించలేదు.
- ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 2014లో 336 మిస్సింగ్ కేసులు నమోదు కాగా 299 మందిని గుర్తించారు. 37 మంది ఆచూకీ నేటికీ లభించలేదు.
- 2015లో 504 మిస్సింగ్ కేసులు నమోదు కాగా 427 మంది ఆచూకి లభించింది. 77 మంది ఆచూకీ ఇంకా లభించలేదు.
- 2016లో 356 మిస్సింగ్ కేసులు కాగా 309 మందిని గుర్తించారు. ఇంకా 47 మంది ఆచూకీ లభించలేదు.

ప్రత్యేక దృష్టి సారించాలి...


పోలీసు అధికారులు, ఐసీడీఎస్ అధికారులు సమన్వయంతో మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. పిల్లల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి చిన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి, పాఠశాలలకు పంపేలా చర్యలు తీసుకోవాలి. ఇతర జిల్లాల మాదిరిగా ‘యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యునిట్’ ఓ ప్రత్యేక బృందం మనజిల్లాలో పనిచేయాలి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యునిట్‌ను రామగుండం కమిషనరేట్ పరిధిలోను ఏర్పాటు చేయాలి.

నాలుగు నెలలైంది జాడ లేదు...


రాము (ఫైల్)

ఈ చిత్రంలో కనిపిస్తున్న వేముల రాము (40) మంచిర్యాలకు చెందిన వ్యక్తి ఈయన మంచిర్యాల పట్టణంలోని క్లబ్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తుండేవాడు. ఏప్రిల్ 17న ఇంట్లో నుంచి పనికని వెళ్లి తిరిగి రాలేదు. అప్పటినుంచి ఇప్పటికీ ఆయన భార్య జానకి ఆచూకీ కోసం వెతుకుతూనే ఉంది. మంచిర్యాల పోలీస్ స్టేషన్లో రాముపై ఏప్రిల్17న మిస్సింగ్ కేసు నమోదైంది. రాముకు ఓ వివాహితతో అక్రమ సంబంధం ఉన్నట్టు తెలిసింది. ఆమె అడ్రస్ తెలుసుకుని తిరుగుతున్నా దొరకడం లేదు. పోలీసులు పట్టించుకోవాలని జానకి కోరింది.

కంటిమీద కునుకు లేకుండా తిరుగుతున్నాం..


సునిత (ఫైల్)


సాతి సునిత (29) మా చెల్లి 2017 జూన్ 3న ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఎటు వెళ్లిందో దొరకడం లేదు. అక్కడా, ఇక్కడా కనిపించిందని కొంత మంది చెబితే మూడు నెలల నుంచి కంటిమీద కునుకు లేకుండా తిరుగుతున్నాం. జూన్ 7న మంచిర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాం. నా చెల్లి కలలోకు వచ్చి అన్నయ్యా కాపాడు.. అంటూ కేకలు పెడుతోంది. మా చెల్లి ఆచూకీ కనిపిస్తే చెప్పాలని మందమర్రికి చెందిన వెంకటస్వామి కోరుతున్నారు.

దేవుడే కాపాడాలి...


బెన్‌హర్, బాధితుడు

నా భార్య అముల్య (25)ఆమె అనాథ ఎవరూ లేరని వివాహం చేసుకున్నాను. 2017 జూలై 1న ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆమె కోసం తిరగని ఊరంటూ లేదు. తిరిగితిరిగి తరాసుకచ్చినం. ఇక ఆమె ఎక్కడున్నా దేవుడే కాపాడాలి. మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. పోలీసులు కొంచెం చొరవ చూపితే తప్పిపోయిన నా భార్య నాకు దక్కుతుంది అని బెన్‌హర్ వాపోతున్నాడు.

గాలింపు చర్యలు చేపట్టాం...



జిల్లాలో తప్పిపోయిన వారి కోసం ఇతర రాష్ట్రాలకు జిల్లాల పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇచ్చాం. కుటుంబీకులు ఇచ్చిన సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపడుతున్నాం. ఇతర జిల్లాలకు రాష్ట్రాలకు వెళ్లి తలదాచుకుంటున్నారు. చిన్నపిల్లల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. – ఎస్.జాన్‌వెస్లీ, డీసీపీ, మంచిర్యాల

బడికి వెళ్లి ఇంటికి రాలేదు..



బెల్లంపల్లి : నాపేరు నల్లాల భాస్కర్. నిరుపేద కుటుంబం. నా భార్య నాగదేవత మార్కెట్లో కూరగాయలు అమ్ముతుంది. నేను సైకిల్ షాపులో పని చేస్తున్నాను. మాకు కూతురు, కొడుకు సంతానం. కన్నాల బస్తీలో ఉన్న ఓ ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్న నాకొడుకు పృధ్వీరాజ్ 2010 జూలైలో బడికి వెళ్లి ఇంటికి రాలేదు. బడికి, ఇతర ప్రాంతాలకు వెళ్లి వెతికినా మా కొడుకు జాడ తెలియలేదు. పక్షం రోజులు మా బంధువుల ఇళ్లలో, తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఆచూకీ దొరకలేదు. ఆ తర్వాత బెల్లంపల్లి ఒకటవ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినం. ఇప్పటికి ఏడేళ్లు అవుతున్నా ఇంతవరకు నా కొడుకు జాడ లభించలేదు. ఒక్కగానొక్క కొడుకు అదృశ్యం కావడంతో ఆ దిగులుతో నిత్యం ఎంతగానో కుములుతున్నం. ఎన్నిసార్లు ఠాణాకు వెళ్లి అడిగినా నా కొడుకు జాడను కనిపెట్టలేరు. – నల్లాల భాస్కర్ (తండ్రి), బెల్లంపల్లి

ఏదో సాధించాలని ఎటో వెళ్లాడు..


గుర్తుగా మిగిలిన దుర్గంలక్ష్మణ్ ఫొటో

వేమనపల్లి(బెల్లంపల్లి): కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం రామయ్య, చిన్నక్క నాలుగో సంతానం లక్ష్మణ్(37). చదువుల్లో ముందుండేవాడు. బీఎడ్ చేసి తనకున్న తెలివితో ఏదో చేయాలని తపించేవాడు. చదువుకుంటూనే సినిమా రంగంలో రాణించాలని హైదరాబాద్‌కు వెళ్లాడు. ఓ శిక్షణా సంస్థలో ఏడాది శిక్షణ తీసుకున్నాడు. అనంతరం సినీ రంగుల ప్రపంచంలో తనలాంటి వారికి చోటు దక్కదని ఇంటి ముఖం పట్టాడు. మానసికంగా దెబ్బతిన్నాడు. ఉద్యోగం రాక ఉపాధి దొరకక మానసికంగా కుంగిపోయాడు. రెండేళ్లుగా ఇంటికి దూరమయ్యాడు. కొడుకు జాడ కోసం ఎక్కడెక్కడో తిరిగారు. కొడుకు ఆచూకీ లభించక రందితో తండ్రి రామయ్య మంచం పట్టాడు. తల్లి చిన్నక్క గతంలోనే చనిపోగా గత రెండేళ్ల క్రితం మృత్యువాతపడ్డాడు.

ఏడున్నవ్ బిడ్డా !


పోశెట్టి ఫైల్‌ఫొటో

కుంటాల(ముథోల్): కాలకృత్యాల కోసం ఏడాది క్రితం ఇంటి నుంచి వెళ్లిన కుమారుడి ఆచూకీ నేటికీ లభించకపోవడంతో ఆ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుంటాలకు చెందిన లక్ష్మీ, ఫిరంగి రెండో కుమారుడు పోశెట్టి. పుట్టుకతోనే చెవిటి, మూగ. కాలకృత్యాలకని వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబీకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా బస్సుల్లో, ఆటోల్లో, బస్టాండ్లలో, రైల్వేస్టేషన్‌లో పోశెట్టి ఆచూకీ కోసం ఫొటోతో పాటు ఫోన్ నంబర్‌ను అతికించారు. ఇప్పటివరకు తమ కొడుకు ఆచూకీ లభించలేదని కుటుంబసభ్యులు వాపోతున్నారు.

ఆచూకీ దొరకలేదు


రాజమల్లు కుటుంబీకులు

భీమిని(బెల్లంపల్లి): భీమిని మండలం ఖర్జీభీంపూర్ గ్రామానికి చెందిన నల్లంగుల రాజమల్లు(60) గతేడాది మార్చిలో తన చిన్న బిడ్డ ఇంటికని ర్యాలీగడ్‌పూర్‌కు వెళ్లాడు. తిరిగి వచ్చే క్రమంలో రామగిరి ప్యాసింజర్ అనుకుని మహారాష్ట్రకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి తప్పిపోయినట్లు వారి కుటుంబీకులు తెలిపారు. మహారాష్ట్రలోని తెలిసిన వారింటికి వెళ్లి వెతికినప్పటికీ ఎక్కడా ఆచూకీ దొరకలేదు. మా బంధువుల ఇళ్లకు వెళ్లినప్పటికీ అక్కడికి కూడా రాలేదన్నారు. చేసేదేం లేక భీమిని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. అయినా ఇప్పటి వరకు ఏమయ్యాడో, ఎక్కడ ఉన్నాడో తెలియక బాధపడుతున్నాం. ఇకనైనా వస్తాడన్న ఆశతో ఎదురుచూస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

ఊరించిన కారు మబ్బులు


ఖానాపూర్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర ఆలయ సమీపంలో కమ్ముకున్న మేఘాలు

ఖానాపూర్: నాలుగు రోజుల తుఫాన్ కారణంగా వాతావరణం చల్లబడింది. దీంతో మేఘాలు కమ్ముకుంటున్నాయి. అదిగో పులి ఇదిగో తోక అనే తరహాలో మేఘాలు కమ్ముకుంటున్నా వర్షం మాత్రం రావడం లేదు. మేఘాలను చూసి ఎంత పెద్ద వర్షం పడుతుందోనని ఆశగా ఎదురు చూసే రైతులకు మేఘాలు ఉరించి ఊసురు మనిపిస్తున్నాయి. మంగళవారం మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో మేఘాలు కమ్ముకున్నాయి. దీంతో మేఘాల సుందర దృశ్యాలను పలువురు సెల్‌ఫోన్‌లు, కెమెరాలో బంధించారు.

పడవల సహాయంతో వాగు దాటుతున్న ప్రయాణీకులు



మత్తడి దూకిన ‘నీల్వాయి’


ప్రాజెక్టు మత్తడి నుంచి వాగులోకి వెళ్తున్న వరద నీరు

వేమనపల్లి(బెల్లంపల్లి): ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు నీల్వాయి ప్రాజెక్టు నిండింది. మంగళవారం తెల్లవారు జాము నుంచి ప్రాజెక్టు మత్తడి అలుగు వెళ్లింది. దీంతో మత్తడికి అతి సమీపంలో ఉన్న నీల్వాయి వాగులోకి భారీగా వరద పోటెత్తింది. వాగులో ప్రయాణికులు దాటేందుకు ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన దూదిపింజలా కొట్టుకుపోయింది. మండలంలోని సుమారు 25 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ప్రయాణీకుల ప్రైవేట్ వాహనాలలో వాగు వద్దకు చేరుకుంటున్నారు.

పడవ ప్రయాణమే దిక్కు..

మంగళవారం మధ్యాహ్నం నుంచి నీల్వాయివాగులో పడవ ప్రయాణమే దిక్కయ్యింది. వాగులో వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో పోలీసుల సూచన మేరకు ఉదయం రాకపోకలు నిలిపివేశారు. దీంతో సుమారు 250 మంది ప్రయాణీకులు పొద్దస్తమానం వాగు వద్దే వేచి చూడాల్సి వచ్చింది. పట్టణ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే ఉపాధ్యాయులు వాగు వద్దకు చేరుకుని పడిగాపులు కాశారు. మధ్యాహ్నం వరకు వేమనపల్లి, కల్మలపేటకు చెందిన జాలరుల సహాయంతో పడవలు ఏర్పాటు చేశారు. వరదను దృష్టిలో ఉంచుకుని కేవలం నలుగురిని మాత్రమే పడవల్లో దాటించాలని నీల్వాయి ఎస్సై భూమేష్ సూచించారు.

ఉప్పొంగిన వాగులు..


వంతెన దాటి వస్తున్న ప్రయాణికులు

కోటపల్లి(చెన్నూర్): కోటపల్లి మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఎదులబంధంలోని తూతు తుంగ ప్రాజెక్టులో వరద నీరు చేరడంతో లో లెవల్ కాజ్ వే వంతెన మీదుగా ఉధృతి ఎక్కువగా పెరిగి పొంగి ప్రవహిస్తోంది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చెరువు ఆయకట్టు పొలాలు నీట మునిగి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.